వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 08 అక్టోబర్ 2023

## విద్యార్థుల గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రిజిస్ట్రేషన్ వంద శాతం పూర్తి చేయాలి

### - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కే.ఎస్.జవహర్‌రెడ్డి

**రాయచోటి, అక్టోబరు 7, ప్రభాతవార్త:**

విద్యార్థుల గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రిజిస్ట్రేషన్ వంద శాతం పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శనివారం విజయవాడలోని సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి స్త్రీ మరియు శిశు సంక్షేమం, బాల్య వివాహాల నిరోధక చర్యలు, పాఠశాల విద్య, హౌసింగ్, స్పందన, గ్రీవెన్స్, గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై అన్ని జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యుద్ధ ప్రాతిపదికన వంద శాతం విద్యార్థులు గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ జరగాలన్నారు. పదో తరగతి ఫెయిల్ అయిన వారందరినీ తిరిగి పదిలో చేర్పించి ఎన్‌రోల్ చేయాలన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని కఠినంగా శిక్షించాలని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని వివరించారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ ధనలక్ష్మి హౌసింగ్ పీడీ శివయ్య, డీఆర్డీఏ పీడీ సత్యనారాయణ తదితరులు అధికారులు పాల్గొన్నారు.

## డా.గానుగపెంట హనుమంతరావు సేవలు ప్రశంసనీయం

### - డిప్యూటీ సీఎం అంజాద్‌బాష



**కడప వైద్యవిభాగం, అక్టోబరు 7, ప్రభాతవార్త:**

కడప నగరంలోని డిప్యూటీ సీఎం కార్యాలయంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రపతి అవార్డు గ్రహీత, జాతీయ పండిత రత్న అవార్డు గ్రహీత విశ్రాంత అధ్యాపకులు విద్వాన్ డా.గానుగపెంట హనుమంతరావును ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా చేతుల మీదుగా మౌలానా ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ షబ్బీర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ఉపాధ్యాయ రత్న అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా అంజాద్‌బాషా మాట్లాడుతూ దాదాపు 57 సంవత్సరాల నుంచి జాతీయ స్థాయి వరకు రాష్ట్రపతి అవార్డు, జాతీయ రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న డా.గానుగపెంట హనుమంతరావు సేవలు జిల్లాకే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షుడు నారపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి, ఏపీఎస్ఆర్టీఎస్ డైరెక్టర్ బి.హెచ్. ఇలియాస్, వైసీపీ ఈస్ట్ జోన్ ప్రెసిడెంట్ ఎన్ఆర్ఐ తోట కృష్ణ, వైసీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి పస్తం అంజి, వైసీపీ నాయకులు జయచంద్రారెడ్డి, చెన్నంశెట్టి మురళీకృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకర వాతావరణంలో పార్కుల నిర్మాణమే లక్ష్యం : ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

### రాయచోటి పట్టణంలో రూ.1.53కోట్ల నిధులతో డైట్ మున్సిపల్ పార్కు ప్రారంభంలో ఎమ్మెల్యే, కలెక్టర్ గిరీషా





**రాయచోటి అక్టోబర్ 7, ప్రభాతవార్త**

ప్రజలకు సుందరమైన, ఆహ్లాదకర వాతావరణంలో పార్క్ నిర్మింప చేయడమే తమ లక్ష్యమని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణంలో డైట్ హాస్టల్ ప్రాంగణంలో రూ 1.53 కోట్ల నిధులుతో డైట్ మున్సిపల్ పార్క్ ప్రారంభంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషలు ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు.కార్యక్రమానికి విచ్చేసిన ఎంఎల్ఏ, జిల్లా కలెక్టర్ , ప్రజా ప్రతినిధులుకు మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పార్క్‌కు రిబ్బన్ కట్ చేసి, శిలా ఫలకాన్ని ఆవిష్కరించి, పార్క్‌లో కలియ తిరిగి ఏర్పాటు చేసిన వస్తువులను శ్రీకాంత్ రెడ్డి, కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కలెక్టర్, మున్సిపల్ పాలక వర్గం సహకారంతో ఏర్పాటు చేసిన డైట్ మున్సిపల్ పార్కు సుందరంగా రూపుదిద్దుకుని నేడు ప్రారంబించుకోవడం హర్షదాయకమన్నారు. భవిష్యత్‌లో పట్టణంలో పలుచోట్ల పార్క్ ల నిర్మాణాలకు కృషి చేస్తున్నామన్నారు.నియోజక వర్గ అభివృద్ధికి ఒకొక్క అడుగు ముందుకు వేస్తున్నామన్నారు .రెండు మూడు నెలల్లో నగర వనం పనులు పూర్తవుతాయని, పట్టణంలోని ఎస్ఎన్ కాలనీ, కోనేటి గుంత వీధులలో కూడా పార్క్‌ల నిర్మాణాలు చేపడతామన్నారు. సీఎం జగన్, ఎంపీ మిథున్ , సీఎం కార్యదర్శి ధనంజయరెడ్డి, కలెక్టర్ గిరీష చొరవ కృషి తో పట్టణం అభివృద్ధి దిశలో పయనిస్తోందన్నారు. కలెక్టర్ మాట్లా డుతూ జిల్లా కేంద్రం అభివృద్ధికి అడుగులు పడుతున్నాయనడానికి మున్సిపల్ పార్క్ నిదర్శనమెనన్నారు. నిత్యం ఉరు కులు, పరుగుల జీవితంలో సేద తీరడానికి ఇటువంటి పార్క్‌లు ఎంతగానో మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయన్నారు. శారీరక వ్యాయమంతో ఆరోగ్యాన్ని పెంచుకోవాలని, పార్క్‌ను పట్టణ ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగ ప్రసాద్, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, ఏపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి,కౌన్సిలర్లు నాగంజలి భాస్కర్, జయన్న నాయక్, యువజన విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదనమోహన్ రెడ్డి, కౌన్సిలర్లు సుగవాసి ఈశ్వప్రసాద్, సుగవాసి శ్యామ్ ,మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, పల్లా రమేష్, కొలిమి ఛాన్‌బాషు, ఆసిఫ్ అలీఖాన్, ఫయాజ్ అహమ్మద్,బిసి సెల్ విజయ భాస్కర్, రవీంద్ర యాదవ్, ఎర్రపు రెడ్డి బ్రహ్మానంద రెడ్డి,జిల్లా వ్యవ సాయ సలహా మండలి సభ్యుడు దిన్నెపాడు రవిరాజు, ఆర్ట్స్ శంకర్, నవరాంగ్ నిస్సార్,జావీద్, అమీర్, ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి ,శంకర్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు అయ్యవారు రెడ్డి, ఆసీఫ్ అలీ ఖాన్, హజరత్ ఖాదర్ వలీ పాల్గొన్నారు.

# రాజంపేటపై నరహరి నజర్...

## గంటాకు పార్లమెంటా..! అసెంబ్లీనా..?



**- రాజంపేట పార్లమెంటు స్థానంపై తెదేపా నిశిత పరిశీలన**
**- జనసేన పొత్తు నేపథ్యంలో మారుతున్న రాజకీయ సమీకరణలు**
**- విజయ సాధనకు అభ్యర్థుల ఎంపికే కీలకమన్న భావన**

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)

రాజంపేట పార్లమెంటు స్థానం తెలుగుదేశం పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకంగా మారుతోంది. ఎందుకంటే ఈ పార్లమెంటు స్థానం తెలుగుదేశం పార్టీకి మొదటి నుండి అందని ద్రాక్షలా ఉంది. ఈ పార్లమెంటు స్థానం ఏర్పడిన తరువాత 17మార్లు ఎన్నికలు జరిగాయి. తెలుగుదేశం పార్టీ పుట్టుక తరువాత 10 మార్లు ఎన్నికలు జరిగితే 1984, 1999 ఎన్నికల్లో మాత్రమే ఈ పార్లమెంటు నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు సుగవాసి పాలకొండ్రాయుడు, గునిపాటి రామయ్య విజయం సాధించారు. మిగిలిన 6 మార్లు కాంగ్రెస్ పార్టీ తరపున అన్నయ్యగారి సాయిప్రతాప్, రెండుమార్లు వరుసగా వైసిపి నుండి పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి ఎన్నికవ్వడం జరిగింది. తాజాగా చంద్రబాబు అరెస్టు, లోకేష్‌పై కేసుల నమోదుతో పాటు తెలుగుదేశం, జనసేనల పొత్తు నేపథ్యంలో రాజకీయ సమీకరణల్లో మార్పులు, చేర్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ సమీకరణలను దృష్టిలో ఉంచుకొని ఈ పార్లమెంటు స్థానంలో అసెంబ్లీ అభ్యర్థులతో పాటు, పార్లమెంటు అభ్యర్థి ఎంపికపై తీవ్రస్థాయిలోనే కసరత్తు చేస్తోంది. రాజంపేట పార్లమెంటు స్థానం నుండి పోటీ చేయించేందుకు తెదేపా అధిష్టానం ఆర్థిక, అంగ బలాలు కలిగిన గంటా నరహరిని రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా గత మదనపల్లెలో జరిగిన టిడిపి మినిమహానాడులో ఆధికేశవుల నాయుడు సమీప బంధువైన గంటా నరహరిని ప్రకటించారు. గంటా నరహరి కూడా పార్లమెంటు స్థానంలో కొన్ని నెలలుగా తెదేపా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ వస్తున్నారు. ఈ పార్లమెంటు పరిధిలో యువగళం పాదయాత్రలో గంటా నరహరి తెదేపా పార్లమెంటు అభ్యర్థి హోదాలోనే నారా లోకేష్‌తో కలిసి పర్యటించారు. అంతేకాకుండా ఎప్పటి కప్పుడు అధికారపార్టీ చేస్తోన్న తప్పులను తూర్పారపడుతూ వస్తున్నారు. నేరుగా సీఎం జగన్‌ను టార్గెట్‌గా చేసుకొని దౌర్జన్యాలు ఆపాలంటూ కూడా ధ్వజ మెత్తారు. తాజాగా జనసేనతో పొత్తు, సామాజిక నేపథ్యంతో పాటు ఇతర అంశాల ఆధారంగా మారుతొన్న సమీకరణల్లో భాగంగా గంటా నరహరిని పార్లమెంటు స్థానం నుండి కాకుండా అసె ంబ్లీ స్థానం నుండి పోటీ చేయిస్తే ఏలా ఉంటుందన్న కోణంలో పార్టీ అధిష్ఠానం ఉన్నట్లు విశ్వసనీయ సమా చారం. దీనిపై ప్రస్తుతం పార్టీ అధిష్ఠానం లోతైన పరిశీలన చేస్తున్నట్లు తెలు స్తోంది. ఒకవేళ గంటా నరహరిని పార్లమెంటు స్థానం కాకుండా అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేయించాలని నిర్ణయిస్తే గంటా నరహరి సామాజికవర్గ కోణంలోనే అసెంబ్లీ స్థానాన్ని కూడా ఎంపిక చేసే అవకాశం ఉంది. పార్లమెంటు స్థానంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు పార్లమెంటు అభ్యర్థి ఎంపికపై ప్రస్తుతం సర్వేల ఆధారంగానే కాకుండా, ఆర్థికంగా ఎన్నికల్లో అధికార పార్టీకి ధీటుగా ఖర్చు చేయగలిగిన అభ్యర్థికి అభ్యర్థిత్వం విషయంలో ప్రాధాన్యత ఇవ్వనున్నారని సమాచారం. ఎందుకంటే ప్రస్తుతం ప్రజల్లో తెలుగుదేశం పార్టీ పట్ల అత్యంత ఆదరణ కనిపిస్తోందని, ఈ ఆదరణను ఓట్ల రూపంలో రాబట్టుకునేందుకు ఆర్థిక బలం కూడా అభ్యర్థికి అవసరమన్నది తెదేపా అధిష్ఠానం నిశ్చితాభిప్రాయంగా కనిపి స్తోంది. ఏది ఏమైనా పార్టీ అధిష్టానం ప్రస్తుత తాజా రాజకీయ పరిస్థితుల నేప ధ్యంలో అభ్యర్థులను ఎంత ముందుగా ఎంపిక చేస్తే అంత పార్టీకి మంచిదన్న అభిప్రాయాలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తపరుస్తున్నారు. దీని న్ని దృష్టిలో ఉంచు కునే ఇప్పుడు తెదేపా ఈ పార్లమెంటు స్థానంలో విజయమే లక్ష్యంగా అభ్యర్థుల ఎంపికపై నిశిత పరిశీలన చేస్తోంది. ఇందుకు కారణాలు లేకపోలేదు. పెద్దిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరు అసె ంబ్లీ సెగ్మెంట్ ఈ పార్లమెంటు స్థానంలో ఉండడం, మంత్రి పెద్దిరెడ్డి కుమారుడు పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి వరుసగా రెండు మార్లు ఈ పార్లమెంటు స్థానం నుండి విజయం సాధించి ప్రస్తుతం సిట్టింగ్ పార్లమెంటు సభ్యులుగా ఉన్నారు. దీంతో రానున్న ఎన్నికల్లో పెద్దిరెడ్డి కుటుంబ ప్రాబల్యం తగ్గించాలని తెదేపా అధిష్ఠానం ప్రతిష్టాత ్మకంగా భావిస్తోంది. ఇందులో భాగంగా ఆధికార వైసిపిని ఆర్థిక, అంగ బలాలను తట్టుకొని ధీటుగా ఎదుర్కొనే అభ్యర్థుల కోసం అన్ని కోణాల్లో అన్వేషణ సాగిస్తోంది. ఆయా అసెంబ్లీ సెగ్మెంట్స్ లో సామాజిక పరిస్థితులను తెదేపా అధిష్ఠానం ఆరా తీస్తున్నట్టు సమాచారం. విజయ సాధనకు అభ్యర్థుల ఎంపికే కీలకమన్న భావనకు దాదాపుగా తెదేపా అధిష్టానం పరిగణలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

## విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న ఎగ్జిబిషన్ నిర్వాహకులు





### నెల రోజులుగా ఇదే తంతు
### పట్టించుకోని విద్యుత్ అధికారులు

**బద్వేల్ అక్టోబర్ 7, ప్రభాతవార్త**

పట్టణంలోని గాండ్ల వీధిలో ఉండే శ్రీ చైతన్య పాఠశాల వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఎగ్జిబిషన్ కోసం విద్యుత్ అవసరమైనప్పుడు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారు. అక్రమంగా విద్యుత్ వాడుతూ అధికారులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అక్రమంగా విద్యుత్ వాడితే ఎలాంటి కఠిన చర్యలు ఉంటాయని తెలిసి కూడా వారు ధైర్యంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారంటే వారు వెనక ఎవరున్నట్లు. ఇప్పటికే పాఠశాల పక్కా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్న తీరును పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు తల్లిదండ్రులు భగ్గుమంటున్న సమయంలో అనుమతులు ఎలా ఇచ్చారని ఆగ్రహిస్తున్నారు. విద్యార్థులు విద్యాబోధన చేసుకునే పాఠశాల పక్కనే ఎగ్జి బిషన్ ఉంటాయా అనేది ప్రశ్నార్థంగా మారింది. వేలమంది ఉండే పాఠశాలలో ఎంతోమంది ఆడపిల్లలున్నారు తెలిసి కూడా పక్కనే ఎగ్జిబిషన్ ఉండడం ఆకతాయితో ఇబ్బంది ఉంటాయని తెలిసి కూడా అనుమతులు ఇచ్చిన అధి కారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తుంటే ఇటువంటి సమయం లో ఎగ్జిబిషన్ నిర్వాహకులు దొంగ కరెంటు వాడుతూ ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడు తున్నారు. ఇలా ఉంటే నెల రోజులుగా ఏర్పాట్ల కోసం నిత్యం పనిచేస్తూ దొంగ కరెంటు వాడుతూ పబ్బం గడుకుంటున్నారు. ఇదంతా అధికారులకు తెలిసి జరిగింది తెలియక జరిగిందా తెలియదు కానీ రోజుకు వందల విద్యుత్ యూనిట్లు ఖర్చు చేస్తూ చౌర్యానికి పాల్పడుతున్నారు. సామాన్యుడు దొంగ కరెంటు వాడితే అధికారులు పట్టుకొని వారికి ఎంత అపరాధ రుసుము వేస్తారు మనకు తెలుసు. నెల రోజులుగా దొంగ కరెంటుతో ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఇష్టానుసారంగా విద్యుత్ వాడు తున్నారు. విద్యుత్ (మిగతా 4వ పేజీలో)

# ఇక అన్నమయ్య ప్రాజెక్టు 'బ్యారేజి'





### 26 గేట్లకు మరలా పెంపు
### సెంట్రల్ డిజైన్ చీఫ్ ఇంజనీర్ బృందం రాక
### ఆకృతులపై సుధీర్ఘ చర్చలు
### పింఛా డ్యాం పరిశీలన

**రాజంపేట అర్బన్, అక్టోబరు 7 ప్రభాతవార్త**

అన్నమయ్య ప్రాజెక్టు 'బ్యారేజి'గా మారబోతోంది. ఆకృతులు కూడా మారనున్నాయి. ప్రాజెక్టు నీటి విడుదల సామర్థ్యం భారీగా పెరిగిన నేపథ్యంపై అధ్యయనం కొనసాగుతోంది. ప్రస్తుతం ఉన్న 5 గేట్లతో పాటు అదనంగా 21 గేట్లు ఏర్పాటు చేసేందుకు దాదాపు డిజైన్స్ కొలిక్కి వచ్చాయని తెలుస్తోంది. భారీ వరదల వల్ల కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు, పింఛా డ్యామ్‌లను సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ సిడిఓ ఇంజనీరింగ్ బృందం పరిశీలించింది. అనంతరం కడపలో సమావేశమైన సిడిఓ చీఫ్ ఇంజనీర్ శివకుమార్‌రెడ్డి, జలవనరులశాఖ సిఇ హరి నాథ్ రెడ్డి, ఎస్ఇ శ్రీనివాస్, అన్నమయ్య ప్రాజెక్టు ఇఇ హరికిరణ్‌లు చర్చించారు. ఇంతవరకు సిద్ధం చేసిన డిజైన్ల మార్పులపై, రిమార్కులపై చర్చలు జరిపారు. అంతకుముందు సిడిఓ ఇంజనీర్ల బృందం అన్నమయ్య ప్రాజెక్టును పరిశీలించింది. ప్రస్తుతం ఉన్న గేట్లను, వాటి ఎత్తును చూసింది. పాతగేట్లకు సమాంతరంగా 21 గేట్లను ఏర్పాటు చేయడంపై చర్చించారు. సుధీర్ఘ అధ్యయనం, ఆకృతుల పరిశీలన తర్వాత మొత్తం 26 గేట్లను ఏర్పాటు చేయడంపై ఒక నిర్ణయానికి వచ్చారు. ప్రాజెక్టు పునర్నిర్మాణం డిజైన్‌లు కొలిక్కి వచ్చిన తర్వాత గత యేడాది ఆగస్టులో పాత 5 గేట్లకు తోడు అదనంగా 16 ఏర్పాటు చేయాలని భావించారు. 21 గేట్లు ఏర్పాటు చేయడం వల్ల నీటివిడుదల సామర్థ్యాన్ని కూడా 5.60 లక్షలకు పెంచారు. అనంతరం ప్రాజెక్టుకు జరిగిన గత అనుభవాలు, దుర్ఘటన తర్వాత 200 ఏళ్ల వరకు వరదనీటి లెక్కలను అంచనా వేసి నీటి విడుదల సామర్థ్యం ఖరారు చేయాలని నిర్ణయించారు. కేంద్ర జలసంఘం సిఫార్సులు, వాతావరణ శాఖ లెక్కలు పరిగణలోకి తీసుకున్నారు. వరదల వల్ల నదిలో కొట్టుకుపోయిన మట్టికట్ట స్థానంలో కాంక్రీట్‌డ్యాం నిర్మించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో 2003, 2019, 2021 వరదల్లో ప్రాజెక్టుకు పోటెత్తిన వరదను దృష్టిలో ఉంచుకుని అన్ని అధ్యయనాల తర్వాత జలవనరులశాఖ, హైడ్రాలజి వభాగం చీఫ్ ఇంజనీర్ అన్నమయ్య ప్రాజెక్టు నీటి విడుదల సామర్థ్యం 8.22 లక్షల క్యూసెక్కు లుగా ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశాయి. దీంతో ఉమ్మడి కడపజిల్లాలో ఉన్న తాగునీటి ప్రాజెక్టు అతిపెద్ద నీటివిడుదల సామర్థ్యం కలిగిన ప్రాజెక్టుగా అన్న మయ్య ప్రాజెక్టు రికార్డులకెక్కింది. అయితే డిజైన్ల పరిశీలన పెరిగిన నీటివిడుదల సామర్థ్యం, నది వెడల్పు పరిగణలోకి తీసుకోవాల్సి ఉండడం, పాత గేట్లు పరిశీలించిన తర్వాత కొత్తగా 21 గేట్లను ఏర్పాటు చేయాల్సి వస్తుందని తెలుస్తోం ది. ఒకదశలో సిడబ్ల్యుసి అధికారులు నీటివిడుదల సామర్థ్యం పెంపుపై పునరాలో చించాలని సూచించినట్లు కూడా సమాచారం. ఈ విధంగా సిడిఓ నిపుణులు కొత్త ఆకృతులపై సూచన ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ డిజైన్లన్ని ఖరారు అయే ్యందుకు మరో నెల రోజులు పట్టే అవకాశం ఉంది. కాగా పింఛా డ్యాంను కూడా సిడిఓ బృందం పరిశీలించింది. ఈ డిజైన్లపై కూడా ఇఇ వెంకటరామయ్యతో చర్చించారు. గత అనుభవాల దృష్ట్యా ప్రాజెక్టు గేట్ల నుంచి నీరు సిపేజి విషయంలో డ్రైన్ పైపులు ఏర్పాటు చేయాలని సూచించారు. కొట్టుకుపోయిన కుడి కాలువ అలైన్‌మెంట్‌పై కొన్ని సూచనలు చేశారు. ఈ డిజైన్స్‌పై కూడి సిడిఓ నిపునులు చర్చించారు. అన్నమయ్య ప్రాజెక్టుతో పోల్చితే పింఛా డిజైన్‌లో స్వల్ప మార్పులు, సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే డ్యాం నిర్మాణం పనులు జరుగుతున్న విషయం తెలిసిందే. అన్నమయ్య ప్రాజెక్టు పనులు కూడా ప్రారంభించుకోవచ్చునని అంతలోపు డిజైన్‌లు ఫైనలైజ్ అవుతాయని చెప్పినట్లు సమాచారం. గుత్తేదారు ప్రస్తుతం ప్రాజెక్టులో పనులు నిలిపివేశారు. ఈ నేపథ్యంలో డిజైన్ల మార్పులు, చేర్పులు దృష్ట్యా చర్చించే సమయంలో రాఘవ కన్‌స్ట్రక్షన్స్ జిఎం నరసింహారెడ్డి కూడా సిడిఓ చర్చల్లో పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో వీరపునాయునిపల్లె రెవెన్యూ అధికారులు

### ఇన్‌ఛార్జి తహసీల్దారు, వీఆర్వోలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ





**వీరపునాయునిపల్లె, అక్టోబరు 07, ప్రభాతవార్త**

వీరపునాయునిపల్లె రెవెన్యూ అధికారులు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారుల వలలో చిక్కారు. ఇన్‌ఛార్జి తహసీల్దారుగా వ్యవహరిస్తున్న డిప్యూటి తహసీల్దారు శ్రీకాంత్‌రెడ్డి, వెల్దుర్తి వీఆర్వో మునిక్రిష్ణలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అడిషనల్ ఎస్పీ దేవప్రసాద్ తన సిబ్బందితో దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం అడిషనల్ ఎస్పీ దేవప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ వెల్దుర్తికి చెందిన శేఖర్ అనే రైతులకు భూమిని ఆన్‌లైన్ చేసేందుకు రూ.30వేలు లంచం తీసుకుంటుండగా తాము రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా ఈ రైతు 2012లో భూమిని కొనుగోలు ఏశారని, అది చుక్కల భూమిగా ఉండటంతో 2020లో జిల్లా కలెక్టరు దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్లడంతో ఆయన సమస్యను పరిష్కరించవలసినదిగా తహసీల్దారుకు చెప్పారన్నారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం చుక్కల భూమికి సంబంధించి రికార్డులు సిగా ఉంటేనే ఆ భూ యజమాని పేరు మీద ఆన్‌లైన్ చేయాలని జీవోను విడుదల చేసిందన్నారు. ఆ రైతు తన భూమిని ఆన్‌లైన్ చేయాలని రెవెన్యూ సిబ్బందిని అడగగా ఎకరాకు రూ.10వేలు ఇవ్వాలని వీఆర్వో డిమాండ్ చేశారన్నారు. తరువాత రైతుకు చెందిన ఆరు ఎకరాల 64సెంట్ల భూమిని ఆన్‌లైన్ చేసేందుకు రూ.50వేలు డిమాండ్ చేశారన్నారు. శనివారం రైతు నుండి రూ.30 వేలు డబ్బులు డీటీ సమక్షంలో వీఆర్వో తీసుకుంటుండగా తమ సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే ఏసీబీ అధికారులకు లేదా 14400 నంబరుకు ఫోన్ చేసి తెలియ జేయాలని ఆయన చెప్పారు. కార్యక్రమంలో సీఐలు శ్రీనివాసులురెడ్డి, ఇంతియాజ్ బాష, మహమ్మద్ అలీ, ఎస్సై నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం

### - మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

**రాయచోటి, అక్టోబరు 7, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని రాయచోటి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం బోస్ నగర్‌లోని తెదేపా కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహారదీక్షలు 29వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ నాలుగున్నరేళ్ల పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బోనమల ఖాదర్ వలీ, సహదేవరెడ్డి, రమేష్‌బాబు, శ్రీనివాసులు, రాజు, సుబ్బరాయుడు, రామకృష్ణగౌడ్, అమావాస్య రెడ్డయ్య, భాస్కర్‌రాజు, నాగేంద్రారెడ్డి, సయ్యద్ పీర్, రియాజ్, చిన్న, వెంకటయ్య, వెంకటేష్, వాసు దేవరెడ్డి, భాస్కర్, నీలకంఠారెడ్డి, అన్నమయ్య, ప్రసాద్, నరహరి, ప్రభాకర్, వవీర నాగిరెడ్డి, చంద్రమౌళి, రమణయ్య, సత్యనారాయణ, బ్యాంకు సుధాకర్, అమా వాస్య రెడ్డయ్య, కాలేశా, శివారెడ్డి, వెంకటరమణ, మాబాషా, కిరణ్, సల్మాన్, అశోక్, దుర్గా, ముబారక్, అబ్బాస్, మన్సూర్, చలపతి, వేణుగోపాల్, నరసింహులు, బాషా, హాజీ, జుబేదా, అజంతుల్లా, పాల్గొన్నారు.

## రాయచోటి జిల్లా కేంద్రంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

### ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, కలెక్టర్ గిరీష

**రాయచోటి అక్టోబర్ 7, ప్రభాతవార్త**



రాయచోటి జిల్లా కేంద్రంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ,ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మాసాపేట శెట్టివాండ్లపల్లి వద్ద 40 ఎకరాల విస్తీర్ణం 2.25 చదరపు అడుగులలో నిర్మాణం చేయనున్న ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్, కలెక్టరేట్ వెనకవైపున నిర్మాణం తలపెట్టిన కలెక్టర్, జెసి, డిఆర్ఓ బంగ్లాల ప్రదేశాలలో కలెక్టరు, ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పనులను పరిశీలించారు. మాసాపేట శెట్టివాండ్లపల్లి వద్ద 40 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టనున్న ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణ ప్రాంతాన్ని, మ్యాపులను పరిశీలించారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి, కలెక్టర్ మాట్లాడుతూ... రెవిన్యూ, ఆర్అండ్ బి, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. నూతనంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లా రాయచోటి జిల్లా కేంద్రంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు నిధుల పరంగా ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వంతో మాట్లాడి మంజూరు చేయుటకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. చేపట్టినపనులను నాణ్యతగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, ఆర్ అండ్ బి జిల్లా అధికారి సహదేవరెడ్డి, మునిసిపల్ కమిషనర్ గంగప్రసాద్, తాసిల్దారు హేమంతకుమార్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, మున్సిపల్ సిబ్బంది, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ , వైవి నాగిరెడ్డి విద్యాసంస్థల అధినేత జయ ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

## రాయచోటికి మణిహారం డైట్ మున్సిపల్ పార్కు

రాయచోటి అక్టోబర్ 7, ప్రభాతవార్త

రాయచోటి పట్టణ ప్రజలుకు ఆహ్లాదకర, ఆరోగ్యకర వాతావరణాన్ని అందించాలన్న సంకల్పంతో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి రూ 1.53 కోట్ల నిధులుతో పట్టణంలోని డైట్ హాస్టల్ ప్రాంగణంలో డైట్ మున్సిపల్ పార్క్ ను పూర్తి చేయించారు. 500 మీటర్లు పొడవు గలసుందరమైన వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్స్ పార్క్, జిమ్ సెంటర్, యోగా చేసుకునేందుకు గజిబో కేంద్రం, వాకింగ్ ట్రాక్‌కు ఇరువైపులా లైటింగ్, గ్రీనరీ, రక్షణ కోసం సిసి కెమెరాలు, వాకర్లు కూర్చేందుకు వీలుగా సిమెంట్ బెంచీలును ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున అందమైన చెట్లును నాటడంతో పచ్చదనం పరిఢవిల్లుతోంది. ఒకప్పుడు డైట్ హాస్టల్ ప్రాంగణం మురికి కూపంగా ఉండేది.పార్క్ ఏర్పాటుతో పట్టణం మురిసేలా వన్నె తెస్తోంది.

హర్షం : పట్టణంలో పార్క్ ఏర్పాటుపై ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి చేసిన కృషి పై పట్టణ ప్రజలు, వాకర్లు హర్షం వ్యక్తం చేశారు.

## వడ్డెర ఓబన్నకు ఘన నివాళి

కడప వైద్యవిభాగం, అక్టోబరు 7, ప్రభాతవార్త:



స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర కులస్థుల ముద్దుబిడ్డ వడ్డెర ఓబన్న 177వ వర్ధంతి సందర్భంగా కడప నగరం పాత రిమ్స్‌లోని బీసీ సంక్షేమ సంఘం భవన్‌లో వడ్డెర సంఘం నాయకులు ఓబన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బత్తల లంగమూర్తి, జిల్లా అధ్య క్షులు రమణయ్య, ప్రధాన కార్యదర్శి చంద్రగిరి నారాయణ, ఉపాధ్యక్షులు దేరంగుల సుబ్బరాయుడు, యువ నాయకులు నంద్యాల నాగరాజు, తమ్మిశెట్టి వేణుగోపాల్, నంద్యాల సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన

బద్వేలు అర్బన్, అక్టోబరు 7, ప్రభాతవార్త:



చిన్న వయసులోనే అభం శుభం తెలియని మైనర్ బాలికలకు వివాహాలు చేసి వారి జీవితాలు నాశనం చేయొద్దని మహిళా పోలీస్ మీనా అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని సుమిత్రా నగర్-2, నూర్ బాషా కాలనీ, అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భవతులు, బాలింతలకు సంపూర్ణ పోషకాహారం ప్రాముఖ్యతను, బాల్య వివాహాలు చేయడం వల్ల వచ్చే అనర్థాల గురించి, ఆడపిల్ల పుడితే బరువు కాదన్న ఆలోచన ఉండకూడదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న సుకన్య సమృద్ధి యోజన పథకం గురించి మీనా వివరించారు. బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చిన్న వయసులో పెళ్లి చేస్తే చాలా మంది అనేక ఇబ్బందులు పడుతున్న సంఘటనలు ఉన్నాయని ఎక్కడ కూడా బాల్య వివాహాలు జరగ కుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. అనంతరం పోలీసు చట్టాల గురించి వారు వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ హసీనా, సుదాదేవి పాల్గొన్నారు.

## బీజేపీ కడప జిల్లా కార్యదర్శి కె.శాలివాహన్..

కడప కార్పొరేషన్, అక్టోబరు 7, ప్రభాతవార్త



బీజేపీ కడప జిల్లా కార్యదర్శిగా కె.శాలివాహన్‌ను ఆ పార్టీ జిల్లా శశి భూషణ్ రెడ్డి అధ్యక్షుడు నియమించారు. శుక్రవారం కడలో శాలివాహన్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో పదవి ఇచ్చినందుకు ధన్యవాదా లు తెలిపారు. పార్టీ కోసం నిరంతరం పాటు పడతానని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రయ త్నిస్తానని చెప్పారు. ప్రధాని మోదీ పాలనలో దేశం అభివృద్ధి చెందుతుందని కొనియాడారు.

## కంపోస్టింగ్‌పై విద్యార్థులకు అవగాహన..



కడప కార్పొరేషన్, అక్టోబరు 7, ప్రభాతవార్త:

గృహాల నుంచి, వీధుల నుంచి ఖాళీ ప్రదేశాల నుంచి సేకరించిన చెత్తను పర్యావరణానికి అనుకూలమైన విధంగా ఉపయోగపడవే విధంగా తయారు చేసే విధానంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు పర్యావరణ ఇంజినీర్ రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం కడప నగరంలోని ఉక్కాయపల్లిలోన వేస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్‌కు ఆర్టీ స్కూలు విద్యార్థులను తీసుకెళ్లారు. తడి, పొడి చెత్తలను ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దే విధానాన్ని ఆ విద్యార్థినులకు వివరించడం జరిగిందన్నారు. పొడి చెత్తను మెటీరియల్ రికవరీ ఫెసిలిటీకి ఉపయోగిస్తారని తెలిపారు. తడి చెత్త కంపోస్టింగ్ ఎరువుగా తయారు చేసే విధానాన్ని వివరించామని చెప్పారు.

## విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న ఎగ్జిబిషన్ నిర్వాహకులు

(మొదటి పేజీ తరువాయి)



అధికారులు ఎలాంటి కఠిన చర్యలు తీసుకుంటారు తెలియదు కానీ ప్రస్తుతం మాత్రం గత నెల రోజులుగా విద్యుత్ చౌర్యానికి పాల్పడి ఇస్తాను రాజ్యాంగ విద్యుత్‌ను వాడుతున్నారు. చుట్టు పక్కల ఎవరైనా అడిగితే విద్యుత్ అధికారులకు డబ్బులు కట్టామని అందుకే దొంగ కరెంటు వాడుకుం టున్నామని దర్జాగా చెప్తున్నారు. విద్యుత్ అధికారులకు ఎంత డబ్బు కట్టారో తెలియదు కానీ నెల రోజులుగా సాయంత్రం పూట విద్యుత్ వైర్లకు దొంగ కరెంటును వాడుకుంటూ ఉదయాన్నే తీసివేస్తున్నారు. డబ్బు కట్టిన వారైతే ఎందుకు తీసివేస్తున్నారు అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఎవరు చూడకపోతే మాత్రం ఆ రోజంతా అలాగే ఉంచుతారు. ఎవరైనా అనుమానిస్తే మాత్రం వెంటనే వైర్లను తీసి ఎగబడతారు. ఇది ఎవరిచ్చిన ధైర్యము తెలియదు కానీ ఎగ్జిబిషన్ నిర్వాహకులు మాత్రం ఇష్టానుసారంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడు తున్నారు. ఎగ్జిబిషన్ ప్రారంభమయ్యాక కొద్దిరోజులు జరిగినట్టు విద్యుత్ అధికారుల నుంచి అనుమతి తీసుకొని వాడుకుంటారు. నిత్యం అధికారులు పర్యవేక్షణ ఉండదు కాబట్టి ఎంత విద్యుత్ వాడుకున్న అడిగే నాధుడు లేడు

## సీమ ప్రాంత జీవితాలకు అద్దంపటే సినిమాగా సగిలేటి కథ

కడప వైద్యవిభాగం, అక్టోబరు 7, ప్రభాతవార్త:



ప్రపంచ వ్యాప్తంగా ఈనెల 13న విడుదల కానున్న చిత్రం సగిలేటి కథ అని ఈ చిత్రం దర్శక నిర్మాత, హీరో రాయలసీమ ప్రాంత ప్రజల జీవితాలకు అద్దం పట్టేలా జాతర జరిగే కథతో చిత్రీకరణ పూర్తి చేసుకున్న సగిలేటి కత సినిమా తెలుగు ప్రేక్షకుల ఆదరాభిమానాలతో విజయం సాధించగలదని ఆ చిత్ర దర్శకులు రాజశేఖర్ సద్మూన్, నిర్మాత దేవి ప్రసాద్, హీరో రవి, మహాధాస్యం ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 13న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుందని థియేటర్లలో సినిమాను చూసి ఆదరించాలని వారు కోరారు.

## ప్రతి కుటుంబం సంపూర్ణఆరోగ్యంగా ఉండాలి : రాచమల్లు

రాజుపాళెం, అక్టోబర్07, ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రతి కుటుంబం సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు. మండల పరిధిలోని తొండలదిన్నె గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ సురక్ష కార్య క్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి హాజరై వైద్య శిబిరంలోని రోగుల సమస్యల పట్ల డాక్టర్లతో మాట్లాడారు,ప్రభుత్వం లక్ష్యం ప్రతి కుటంబ సభ్యుడు సంపూర్ణ ఆరోగ్య వంతుడుగా ఉండాలని దానికి రోగులను పరీక్షించి వారికి ఆరోగ సమస్య లేకుండా చూడాలని డాక్టర్లకు ఆయన తెలిపారు. కార్య క్రమంలో మండల వైసిపి కన్వీనర్ రాజారామ్మోహన్‌రెడ్డి,సర్పంచ్ సంధ్యా,వైసిపి నాయకులు ప్రజా ప్రతినిధులు వెంకటరెడ్డి, గోవర్దన్‌రెడ్డి,శివనాగిరెడ్డి,ప్రత్యేక అధి కారి రాఘవేంద్రకుమార్, ఎండిఓ వెంకటరెడ్డి, తాసిల్దార్ ఇందిరారాణి, డాక్టర్లు మంజుల, నిఖిల, నజీర్‌భాష,హేమంత్ పాల్గొని వైద్యసేవలు అందించారు. వైద్యఆరోగ్య సిబ్బంది

## లబ్ధిదారులకు వైఎస్ఆర్ జలకళ సామగ్రి పంపిణీ

కమలాపురం, అక్టోబరు 7, ప్రభాతవార్త

కమలాపురం నియోజకవర్గం పరిధిలో శనివారం వైఎస్ఆర్ జలకళ పథకం కంద మంజూరైన 20 మం దికి గాను నేను 12 మంది లబ్ధిదా రులకు శనివారం కమలాపురం పట్ట ణంలో స్త్రీ శక్తి భవనం వద్ద మోటారు స్టాటర్, కేబుల్, హెచ్‌డీపీఈ పైపులు సామగ్రిని పంపిణీ చేశారు. మిగలిన వారికి త్వరలోనే పంపిణీ ఏయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డ్వామా పీడీ యధుభూషణ్‌రెడ్డి, ఏపీడీ సోమశేఖర్‌రెడ్డి, ఏపీవోలు గంగులయ్య, నరసింహులు, పార్థసారథి, క్లస్టర్ పీఏలు సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, ఎంపీపీ సిబ్బంది, నాలుగు మండలాల ఉపాధి హామీ అధికారులతో పాటు అన్ని మండ లాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చంద్రబాబును తక్షణం విడుదల చేయాలి

కడప వైద్యవిభాగం, అక్టోబరు 7, ప్రభాతవార్త



మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి జైల్లో ఉంచడం సరికాదని తక్షణం ఆయనను విడుదల చేయాలని శనివారం కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డప్పగారి మాధవిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసుకెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిరసన ర్యాలీ చేపట్టిన టీడీపీ నగర 3వ డివిజన్ ఇన్‌ఛార్జి నంద్యాల రవికుమార్ రాయచోటి రామకృష్ణ, గడికోట వెంకటసుబ్బయ్య, బత్తల రామయ్య, నాగరాజు, మల్లేశ్వరయ్య, ఆనంద్, నాగార్జున, వర్మకు ఆయన సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, కడప నగర టీడీపీ అధ్యక్షులు శివకొండారెడ్డి, రవి శంకర్ రెడ్డి, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఎంపీ సురేష్, మత్స్య సాధికార కమిటీ రాంప్రసాద్, యాదవ సాధికారిత కమిటీ సుబ్బరాయుడు నాయకులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన సుగవాసి ప్రసాద్‌బాబు

రాయచోటి, అక్టోబరు 7, ప్రభాతవార్త



రాజమహేంద్రవరం టీడీపీ క్యాంప్ కార్యాలయంలో ఢిల్లీ నుంచి వచ్చిన టీడీపీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్‌ను శనివారం మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ ప్రసాద్ బాబును పలకరించి రాబోయే రోజుల్లో తెదేపా చేయబోయే ఎపార్టీ కార్యక్రమాల గురించి చర్చించారు. అనంతరం ప్రసాద్ బాబు మాజీ హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మాజీ శాసన మండలి ఛైర్మన్ షరీఫ్, గోరంట్ల బుచ్చయ్య చౌదరిలను మర్యాద పూర్వకంగా కలిసి పలు రాజకీయ అంశాల గురించి మాట్లాడారు.

## డాక్టర్ దాదే సాహెబ్ మరణం బాధాకరం

### - మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి, అక్టోబరు 7, ప్రభాతవార్త



రాయచోటి పట్టణంలోని తెదేపా సీనియర్ నాయకులు, తెలుగుదేశం ప్రభు త్వంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్‌గా మైనార్టీ నాయకుల పేద ప్రజల ప్రముఖ వైద్యులు డా.దాదే సాహెబ్ మరణించడం పట్ల రాయచోటి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సాను భూతి తెలిపారు. ఆయన వెంట తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు వాడితే చర్యలు

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 7, ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు అడిషనల్ ఎస్పీ ప్రేరణ కుమార్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు ట్రాఫిక్ పోలీసులు అధిక శబ్దంతో కూడిన సైలెన్సనర్లు బిగించి బైకులు నడిపితే వారిపైన మరియు నెంబర్ ప్లేట్లు పూర్తిగా లేదా పాక్షికంగా లేకుండా తిరుగుతున్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. సైలెన్సర్లను కంపెనీ సైలెన్సర్ల తో మార్పించి నంబరు ప్లేట్లు వేయించి అనంతరం మోటారు వాహ నాల చట్టం ప్రకారం చలనాలు విధించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ యుగంధర్ మాట్లాడుతూ ప్రజలందరూ సరైన వాహన పత్రాలు కలిగి ఉండాలని మోటారు వాహనాల చట్టం నియమాలు పాటించాలని ఆయన తెలిపారు.

## జంక్‌ఫుడ్ వల్ల అనేక రోగాలు

కడప వైద్యవిభాగం, అక్టోబరు 7, ప్రభాతవార్త:



జంక్ ఫుడ్, ఐస్‌క్రీములు రక రకాల కలర్లు కలిగిన ఆహార పదార్థాలు తినడం వల్ల ఆస్తమా, అలర్జీ వంటి చర్మ సంబంధిత వ్యాధులు వస్తా యని సురేష్ ఆస్తమా అలర్జీ ఆసుపత్రి డాక్టర్ సురేష్‌కుమార్ అన్నారు. జంక్‌ఫుడ్‌కు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండి ఆరోగ్యంగా ఉండాలని ఆయన సూచించారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి పూజలు

గోపవరం,అక్టోబర్ 7 ప్రభాతవార్త;



మండలంలోని వల్లెర వారి పల్లెకు సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి భా ద్ర పద మాసం నాల్గవ శనివారం తెల్ల వారు జామునుంచి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజాభిషేకాలను నిర్వహిం చారు. నరసింహ స్వామి అమ్మ వార్లకు పలు రకాలైన పూల మాలలతో చేసిన అలంకరణను కన్నుల పండుగగా భక్తులు దర్శించుకొన్నారు. ఈ ఆలయంలో వెలసిన శ్రీ నరసింహ స్వామిని దరి శించు కొంటున్న వారి సమస్యలు వెంటనే పరిష్కారం అవుతున్నాయి. ఆలయ పూజారి పెంచలయ్య అందించే సేవల పట్లా ప్రజలు ఆనందోత్సాహాలను వ్యక్తంచేస్తోన్నారు. స్వామి కార్యక్రమం వీడియో ద్వారా సుదూర ప్రాంతాలకు ప్రసా రం అయింది. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలను పంపిణీ చేసారు. స్థానిక దాతల ఆర్థిక సహకారంతో ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది. గ్రహ దోషాలకు గురైన వారికోసం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రతి వారం నరసింహ స్వామికి నిర్వహించే ప్రత్యేక పూజల వల్ల ఎంతో మంది భక్తులు చీడ పీడలనుంచి విముక్త పొందుతున్నారు.

## 67వ ఆంధ్ర రాష్ట్ర స్కూల్ గేమ్స్ ప్రారంభం

### ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి

మైదుకూరు అక్టోబర్ 7, ప్రభాతవార్త



మైదుకూరు మేధా డిఫెన్స్ అకాడమీలో స్కూల్ గేమ్స్ అండర్ 17 వాలీబాల్ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి, పశ్చిమరాయలసీమ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని 13జిల్లాల బాల, బాలికల జట్లు వాలీబాల్ క్రీడాకారులకు ఆయా జిల్లాల కోచ్‌లు, మేనేజర్లు వ్యాయామ ఉపాధ్యాయులకు కడప జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుకు ఆశ్రయం కల్పించి చక్కటి భోజన, వసతి, క్రీడాప్రాంగణము సౌకర్యాలతో రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనియమన్నారు. నేడు బాలుర విభాగములో తూర్పు గోదావరి, కృష్ణా జిల్లాల జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో తూర్పు గోదావరి విజేతగా నిలిచి ఉది, బాలికల విభాగంలో పశ్చిమ గోదావరి, కర్నూలు మధ్య జరిగిన మ్యాచ్లో కర్నూలు జట్టు గెలిచింది, కృష్ణా-శ్రీకాకుళం బాలికల మ్యాచ్‌లో కృష్ణా జట్టు గెలిచింది. కార్యక్రమంలో మున్సి పల్ కమీషనర్ వై.రంగ స్వామి, సర్కిల్ ఇన్స్ పెక్టర్ మస్తాన్, వైయస్ఆర్ కడప జిల్లా, అన్నమయ్య జిల్లా స్కూల్ గేమ్స్ కార్యధర్శులు అరుణకుమారి, వసంత, వ్యాయామ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర నాయకులు సాజీత్,రమేష్ యాదవ్, నిత్య ప్రభాకర్ వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యధర్శులు ప్రవీణ్ కిరణ్, శ్రీకాంత్ రెడ్డి, వీరాంజినేయులు, నరసరాజు, రమేష్ బాబు స్థానిక ప్రజలు పలుపాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## బాబుతో నేను కార్యక్రమంతో ప్రజల ముందుకు ప్రవీణ్

ప్రొద్దుటూరు అక్టోబర్ 7, ప్రభాతవార్త



టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీరామనగర్ కేశవ్ నగర్ లో టిడిపి ఇన్ఛార్జి జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి శనివారం ఇంటింటికీ తిరు గుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. వైసిపి ప్రభుత్వం చంద్రబాబును నేరుగా ఎదుర్కోలేక తప్పుడు కేసులు బలాయించి అక్రమంగా అరెస్టు చేసి జైలు పాలు చేశారని దుమ్మెత్తి పోశారు. కార్యక్రమంలో, పల్లా లక్ష్మీదేవి, సావిత్రి, బుర్రసాదు మఠం భాష, దాదా, అమీర్, పొట్టిపాటి గంగాధర్, శూలం జయ చంద్ర, పొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబివుల్లా కె.వి కృష్ణారెడ్డి, పాణ్యం సుబ్బా రాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, మధు బాబు, 35 వార్డ్ నాగ సుబ్బారాయుడు గోపవరం గగ్గుటూరి గౌస్ మొహి ద్దీన్, భగత్ సింగ్ కాలనీ పట్నం మా భాష , 14వ వార్డుమస్తాన్ గోలే, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి నల్లబోతుల నాగరాజు, లీగల్ సెల్ వినోద్‌కుమార్ నూర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ యల్లటూరు లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న యల్లటూరు శ్రీనివాసరాజు

రాజంపేట అక్టోబర్ 7, ప్రభాతవార్త



రాజం పేట నియోజకవర్గం భువనగిరి పల్లెకు చెందిన గ్రామ పెద్దలు గ్రామ యువకులు, జన సైనికుల ఆహ్వానం మేరకు ఈ రోజు భువనగిరి పల్లెలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనార్థం రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు యల్ల టూరు శ్రీనివాసరాజు భువనగిరి పల్లెకు వెళ్లడం గ్రామ ప్రజలు, యువ కులు జనసేన పార్టీ సైనికులు ఎంతో ఉత్సాహంగా పూర్ణకుంభం మేల తాలాలతో పూలమాలలు వేసి ఆహ్వానించారు. అనంతరం రాజంపేట నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యల్ల టూరు శ్రీనివాసరాజుని, శింగంశెట్టి నరేంద్రని మాజీ జడ్పిటిసి యల్ల టూరు శివరామరాజు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. శ్రీనివాసరాజు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించు కోవడం ఆనందంగా ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో రాజంపేట నాయకులు గుణకల చిన్న, గుగ్గిళ్ళ గంగాధర్, గురువుగారి వాసు, కిచ్చగారి శివయ్య, మౌలా, మారయ్య, బాల సాయి, మల్లికార్జున, ఎన్. హరి, మురళి, రాజాచారి, దర్బార్, హరి భువనగిరి పల్లి జనసైనికులు మన్నేరు వెంకటసుబ్బయ్య మల్లెం సుబ్బయ్య కోలాటం హరి, నరసింహ, కొండా హరి, నరేష్, నాగరాజు, శంకరయ్య, గుర్రంకొండ నరసింహులు, మల్లికార్జున, రఘుపతి, శివయ్య, సూరి పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలపై పోరాడదాం



దువ్వూరు, అక్టోబరు 7, ప్రభాతవార్త:

రాయలసీమ మహిళాశక్తి ఆధ్వర్యంలో కానగూడూరులో జరిగిన సభలో మహిళలపై జరుగుతున్న హత్యలు, దాడులు, అత్యాచారాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని రాయలసీమ మహిళా శక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.లక్ష్మీ దేవి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం లేని దేశం కోసం పోరాడాలని మనుషుల రక్తమాంసాలతో పాలకులు వ్యాపారం చేయడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో విద్యార్థి శక్తి కార్యదర్శి హరిత, అధ్యక్షత వహిస్తూ స్త్రీ పురుషులు సమానమన్నారు. మనం మన పిల్లలు చిన్న బిడ్డలుగా ఉన్నప్పుడే బాల బాలికల మధ్య వివక్ష లేకుండా పెంచాలన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సభ నిర్వహణకు సహాయ సహకారాలు అందించిన వెంకటనారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉద్యోగుల ఉసురు పోసుకుంటున్న ప్రభుత్వం

### ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

ప్రొద్దుటూరుఅర్బన్ అక్టోబర్ 7, ప్రభాతవార్త

ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించకుండా పరోక్షంగా వారి మరణాలకు ప్రభుత్వం కారణ మవుతోందని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవా ధ్య క్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి శనివారం ఒక ప్రకటన లో మండిపడ్డారు. ఆదోనిలో రమణ అనే సమగ్రశిక్ష ఉద్యోగి మూడు నెలల వేతనాలు అందక ఆత్మహత్య చేసుకున్నాడని, సకాలం లో వేతనాలు చెల్లించ కుండా చనిపోయిన తరువాత ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తే ఏం లాభం అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులందరి పరిస్థితి కూడా ఇలాగే ఉందని, వేతనాలు, బకాయిలు చెల్లించకుండా వారిని వేధిస్తోందని చెప్పారు. తమకు దక్కాల్సిన ఆర్థిక హక్కులను ప్రశ్నిస్తే వారిని పని ఒత్తిడికి గురిచేస్తూ ప్రతీకారం తీర్చుకుంటుందని అన్నారు. ఒక సాధారణ కూలివాడికి అతడి పని ముగిసిన వెంటనే కూలి డబ్బులు వస్తాయని కానీ మన రాష్ట్రంలోని ఉద్యోగులకు మాత్రం నెలలపాటు చాకిరీ చేసిన వేతనాలు మాత్రం దక్కని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం ఇటీవలే నూతనంగా నియమించిన ఎం.ఈ.ఓ 2లకు మూడు నెలలుగా వారి ఖాతాల్లో జీతాలు జమ చేయలేదని ఇలాంటి పరిస్థితుల్లో వారు తమ కుటుంబాన్ని ఎలా పోషించగలరని ప్రశ్నిం చారు. సమగ్ర శిక్షలో చేస్తున్న 25వేల మంది ఉద్యోగులకు కూడా గత మూడు నెలలు గా వేతనాలు అందలేదని, అసలే చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న ఆ చిరు ఉద్యోగులను ఇలా ఇబ్బంది పెట్టడం భావ్యం కాదన్నారు. ఇప్పటికే పిఆర్సి, సిపిఎస్ రూపంలో ఉద్యోగులను తీవ్రంగా మోసం చేసిన ప్రభుత్వం కనీసం ఒకటో తేదీన జీతాలు వేయడం, వారి బకాయిలను చెల్లించడంమైనా చేయాలన్నారు.

## ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేయడం తగదు

### వైస్‌చైర్మన్ ఖాజామొహిద్దీన్

ప్రొద్దుటూరు అక్టోబర్ 7, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తూ వ్యాఖ్యలు చేయడం కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డికి తగదని వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యేపై కొనిరెడ్డి శివచంద్రారెడ్డి చేసిన అసత్య ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. కొత్తపల్లి పంచాయతీ సమావేశానికి సంబం ధించిన అజెండా బుక్‌లో ఫోర్జరీ సంతకాలు తదితర అంశాలపై అవగాహన లేని మాటలు మాట్లాడారని, దీనికి పంచాయతీ సెక్రటరీ గురుమోహన్ సరైన సమాధానం ప్రజలకు అర్థమయ్యేలా చెప్పారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే రాచమల్లు కొత్తపల్లి పంచాయతీలోని వార్డు మెంబర్లను ఒక్కొక్కరికి 8లక్షల చొప్పున ఇచ్చి కొనుగోలు చేశారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పంచాయతీలోని వార్డు సభ్యులలో అభివృద్ధి చేసేందుకు కొనిరెడ్డి పట్టించుకోక పోవడం, ఏకపక్షంగా వ్యవహరించడం వలనే వారు స్వచ్ఛందంగా ఎమ్మెల్యే ను ఆశ్రయించారని వివరించారు. అదేవిధంగా తన వద్ద డబ్బు వుంటే తాను కౌన్సిలర్లను కొనుగోలు చేస్తానని అన్నారని, డబ్బులకు ఆశపడి కౌన్సిలర్లు ఎవరూ ఆయన దగ్గరకు వెళ్లరని స్పష్టం చేశారు. మూడున్నర కోటి ఖర్చు చేసి కూడా మత్స్య కాలనీలో ఎమ్మెల్యే వర్గీయులు ఓడిపోయారన్న వ్యాఖ్యలకు స్పందిస్తూ ప్రొద్దుటూరులో ఆ ఒక వార్డే లేదని శివచంద్రారెడ్డి గుర్తుంచు కోవాలన్నారు. ఆయన కూడా డబ్బు ఖర్చు చేసే గెలిచిన విషయం మరిచారా అని ప్రశ్నించారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి, కడప ఎంపీ అవినాష్ రెడ్డి ఫోటోతో ప్రచారం చేసిన విషయం, ప్రతి సారి జై జగన్, జై అవినాష్ అనే మాటలు గుర్తు లేవా అన్నారు. ఎమ్మెల్యేను విమర్శిస్తూ వైసీపీకి కట్టుబడి వున్నానంటే ప్రజలు నమ్మరని తెలిపారు. కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మి దేవి మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో సర్పంచ్‌గా గెలిచి ఎమ్మెల్యేను విమర్శించడం సరికా దని తెలిపారు. గతంలో కూడా టిడిపికి మద్దతుగా వ్యవహరించారని, టిడిపి హయాంలో శివాలయం ఛైర్మన్‌గా కూడా పని చేశా రని గుర్తు చేశారు. మత్స్య కాలనీలో ఉప ఎన్నిక సమయంలో శివచంద్రారెడ్డి టిడిపి వారి మద్దతు తీసు కోలేదని కాణిపాకంలో ప్రమాణం చేస్తారా అని సవాల్ విసిరారు. కార్యక్రమం లో కౌన్సిలర్లు పిట్టా బాలాజీ, మునివంశీధర్ రెడ్డి, జిలానీ, నాగేంద్ర, సత్యం, అనిల్, ఖలీల్, ఖాజా, నాయకులు నూర్ పాల్గొన్నారు.

## మెరుగైన ప్రభుత్వ పథకాల వల్లనే అభివృద్ధి

గోపవరం,అక్టోబర్ 7 ప్రభాతవార్త;

ప్రభుత్వం అందించిన మెరుగైన పథకాల వల్లనే గ్రామీణాభి వృద్ధి జరిగిందని ఈఓపిఆర్డి షేక్ హసీనా అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లెలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహణా కార్య క్రమాని న్ని నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ నెల 10న బ్రాహ్మణ పల్లెలో నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష పదకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచు కోవాల న్నారు. ఈ విషయంపై ముందస్తు జాగ్రత్తలతో పలు అంశాలను చర్చించారు. జీవన వ్యవస్థ మెరుగు పడేందుకు ప్రభుత్వ పథకాలే ప్రధానమైన కారణ మన్నారు. కార్యదర్శి మోషాఅన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వే ఆఫ్ ఇండియా మాజీ ఉద్యోగికి సన్మానం

పోరుమామిళ్ళ, అక్టోబర్ 7 ప్రభాతవార్త;



స్థానిక జడ్పిటిసి కార్యాలయంలో శనివారం మాజీ సర్వే ఆఫ్ ఇండియా ఉద్యోగి అయిన ఏసురత్నానికి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్పిటిసి ముత్యాల ప్రసాదరావు ఆధ్వర్యంలో ఏసురత్న 81వ జన్మదినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఏసురత్నం ప్రజలకు అందుబాటులోఉంటూ ఉత్తమ సేవలందించారన్నారు. కలసపాడు మండలం కట్ట కింది పల్లెకు చెందిన ఈయన బావి తరాల వారికి ఆదర్శం అన్నారు. పలు రకాలైన సామాజిక సేవలను నిర్వహించారన్నారు. వైఎస్ఆర్ కుటుంబానికి ఎంతో ఆత్మీయతగా ఉంటారన్నారు. మరెన్నో జన్మ దిన వేడుకలను నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాకారుడు ముత్యాల చెన్నయ్య, వైసిపి దళిత నాయకులు చిన్నయ్య పాల్గొన్నారు.



చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా లోకేష్ పిలుపుమేరకు ప్రవీణ్ ఆధ్వర్యంలో కాంతి క్రాంతి కార్యక్రమాన్ని చేపట్టిన టిడిపి శ్రేణులు



నారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా యువనాయకులు నారాలోకేష్ పిలుపు మేరకు వరద ఆధ్వర్యంలో కాంతితో క్రాంతి కార్యక్రమం చేపట్టిన టిడిపి సైనికులు

## ప్రజలందరికీ ఉచితంగా ఆరోగ్య సురక్ష

కలికిరి, అక్టోబరు 7, ప్రభాతవార్త:



రాష్ట్రంలో ప్రజలందరికీ ఉచితంగా ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ముఖ్య ధ్యేయమని ఎంపీడీవో గంగయ్య అన్నారు. శనివారం కలికిరి పంచాయతీ కలికిరి-4 సచివాలయం పంచాయతీ పరిధిలో స్థానిక సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ శివప్రసాద్ హాజరయ్యారు.కార్యక్రమంలో ఎంపీడీవో గంగయ్య మాట్లాడుతూ గ్రామాల్లో వైద్య సిబ్బంది, వాలంటీర్లు ముందుగా సర్వే చేసి జబ్బులతో బాధపడుతున్న రోగులను ఆరోగ్య సురక్ష శిబిరాలకు తీసుకొచ్చి వారికి ఉచితంగా స్పెషల్ వైద్యులతో వైద్య సేవలు అందిస్తున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు. కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి రిశికుమార్, వైద్యాధికారులు చిన్నరెడ్డప్ప, కావ్యగంధ, శివయోగి సోమశేఖర్, మహల్ పీహెచ్‌సీ వైద్యులు అవినాష్ ఐసీడీఎస్ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రైతులకు పంటల యాజమాన్యంపై శిక్షణ

కలికిరి, అక్టోబరు 7, ప్రభాతవార్త:



మండలంలోని మునోళ్ల పంచాయతీ రైతు భరోసా ఆరోగ్య కేంద్రంలో శనివారం మండల వ్యవసాయాధికారిణి జీఆర్ మమతారెడ్డి పర్యవేక్షణలో రైతులకు పంటల యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్రం నుంచి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.వి.శ్రీకాంత్ హాజరయ్యారు. రైతులకు పంటలపై ఆశించే చీడపీడలు, వాటి నివారణ గురించి వివరించారు. నానో యూరియా వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. శిక్షణలో జీఆర్ మమతారెడ్డి, డ్రోన్ ఉపయోగాలు, వాటి పనితీరుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం హార్టికల్చర్ సిబ్బంది ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు.

## కోటకొండ జగనన్న ఆరోగ్య సురక్షకు రోగుల క్యూ



తంబళ్లపల్లె, అక్టోబరు 7, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం కోటకొండలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి మారుమూల ప్రాంతాల్లోని రోగులు వైద్యం కోసం క్యూ కట్టారు. ఉదయం వైద్య శిబిరాన్ని సర్పంచి తాళ్ల అరుణ చంద్రశేఖర్, ఎంపీటీసీ కవిత, పద్మనాభరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సందప్ప మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా రోగులు వైద్యం కోసం భారీగా తరలి రావడం హర్షనీయమన్నారు. స్పెషల్ ఆఫీసర్ అనుపమ, మునికుమార్, సజ్మా, మహేష్‌రెడ్డిలు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేంద్రనాథ్, ఎంఈవో నాగ సుబ్బరాయుడు, వాటర్ షెడ్ ఛైర్మన్ మల్లికార్జున, కోటకొండరెడ్డి ప్రసాద్, సింగిల్ విండో డైరెక్టర్ కొక్కంటి భాస్కర్, వైద్య సిబ్బంది, సీహెచ్‌వో సుమతి, అమరావతి, అరుణకుమారి, వేమారెడ్డి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎన్నికల బరిలోకి వీసీకే పార్టీ

ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్

మదనపల్లె, అక్టోబర్ 7 ప్రభాతవార్త :



పేద, మధ్యతరగతి వర్గాలకు అధికారమే లక్ష్యంగా రాష్ట్ర ఎన్నికల బరిలోకి వీసీకే పార్టీ పోటీ చేయనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ తెలిపారు. శనివారం బాస్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 పార్లమెంటు స్థానాలకు వీసీకే పార్టీ పోటీ చేస్తుందన్నారు. అభ్యర్థులను సన్నద్ధం చేసేందుకు ఈనెల 28నుంచి రాయలసీమ యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్ర రాజకీయం కేవలం రెండు కుటుంబాలు, రెండు కులాలు, రెండు పార్టీలకు వారసత్వ ఆస్థిగా మారిపోయిందన్నారు. రాష్ట్ర సంపదలో న్యాయబద్ధమైన వాటా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు విభజన హామీలేవి అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం పదేళ్ళుగా ఆంధ్రుల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తోందన్నారు. రాష్ట్రంలోని రెండు పార్టీలు మోడీ ప్రభుత్వానికి ఊడిగం చేయడానికి పోటీ పడుతూ ప్రజలకు ద్రోహం చేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నాయన్నారు. వీసీకే పార్టీ రాష్ట్రంలో నూతన రాజకీయ కార్యాచరణను సిద్ధం చేస్తోందన్నారు.కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రచారకార్యదర్శి ముత్యాలమోహన్, యూత్ సెక్రటరీ రాయల్‌సూర్య, విద్యార్థి యూనియన్ సెక్రటరీ బురుజు రెడ్డిప్రసాద్‌లు పాల్గొన్నారు.

## మదనపల్లెలో కొనసాగుతున్న టిడిపి దీక్షలు

మదనపల్లె, అక్టోబర్ 7 ప్రభాతవార్త :



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసిస్తూ బాబుతో మేముసైతం రిలేనిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. శనివారం నాటికి 24వ రోజు రిలేనిరాహారదీక్ష చేరింది. అన్నమయ్య సర్కిల్‌లో చేపడుతున్న రిలేనిరాహారదీక్షల్లో మాజీ ఎమ్మెల్యే రమేష్ మాట్లాడుతూ రాజకీయంగా చంద్రబాబునాయుడును ఎదుర్కోలేకనే కక్షసాధింపుతో అక్రమ అరె స్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. కక్షసాధింపులకు ప్రభుత్వం ఇకనైనా స్వస్థి పలకాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంటులో అవినీతి జరిగిందనేది వైసిపి అసత్య ప్రచారం చేస్తోందన్నారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతు న్న ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు బుద్ది చెబుతారన్నారు.కార్యక్రమంలో నాయ కులు మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ భవానిప్రసాద్, యువ నాయకులు యశ్వీరా జ్, చాణిక్యతేజ్, నీలకంఠ, మోడెం సిద్దప్ప, రామక్రిష్ణ, ఎర్రబల్లి వెంక టరమణా రెడ్డి, ఎస్.ఎం.రఫి, మేకల రెడ్డిశేఖర్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం

పెండ్లిమర్రి, అక్టోబరు 7, ప్రభాతవార్త:



పెండ్లిమర్రిలో బాల్య వివాహాలపై ర్యాలీ, బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దారు ఉదయ భాస్కర్‌రాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, ఎస్సై సునీల్‌కుమార్‌రెడ్డి, ఎంఈవో సుజాత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు భాగ్యలత, కల్పన, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

రాజంపేట మెజిస్ట్రేట్ శంకర్

మదనపల్లె, అక్టోబర్ 7 ప్రభాతవార్త :



ఇంజనీరింగ్ విద్యార్థులు తమలో ఉన్న సృజనాత్మకశక్తిని వెలికితీసి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని రాజంపేట జుడిషియల్ మెజిస్ట్రేట్ పి. శంకర్ తెలిపారు. శనివారం పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెజిస్ట్రేట్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు సైతం ఆశ్చర్యపరిచే కొత్త కొత్త ఆవిష్కరణలు సాధించి సోధించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థి వివేకానందుని జీవిత చరిత్రను తెలుసుకోవాలని తెలిపారు. మనస్సును, ఆలోచనలను పదిలంగా ఉంచుకొని జాతీ రత్నాలుగా ఎదగాలన్నారు. స్వతంత్ర్య సమరయోదులను గుర్తించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సంజీవరాయుడు, రామాంజనేయులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులు రాణించాలి

ఎమ్మెల్యే నవాజ్‌బాషా



మదనపల్లెక్రైం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. శనివారం జడ్పి ఉన్నత పాఠశాలలో 67వ అండర్-19 బాలుర, బాలికల పుట్‌బాల్ పోటీఉలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఆటలలో క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని కోరారు.విద్యార్థులు క్రమశిక్షణతో క్రీడల్లో పాల్గొని గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం పుట్‌బాల్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. తొలి మ్యాచ్‌లో చిత్తూరుజిల్లా జట్టు విజయం కైవసం చేసుకొంది. బాలుర విభాగంలో తొలిమ్యాచ్‌లో పాల్గొన్న చిత్తూరుజిల్లా జట్టు, నెలూర్లు జట్టుపై 3-0గోల్స్ తేడాతో విజయం సాధించింది. అలాగే శ్రీకాకుళం జట్టుపై గుంటూరుజిల్లా జట్టు, విశాఖపట్టణం జిల్లా జట్టు పశ్చిమగోదావరి జిల్లాజట్టుపై గెలుపొందారు. బాలికల విభాగంలో గుంటూరుపై విజయనగరం జట్టు, ప్రకాశం జిల్లా జట్టు పశ్చిమ గోదావిరి జిల్లాజట్టుపై విజయం సాధించాయి. విశాఖపట్టణం, పశ్చిమ గోదావరి జట్లు మ్యాచ్ డ్రాగా ముగిసింది.కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ అసోసియేషన్ అధ్యక్షులు జయరామయ్య, ఎంపిపి రెడ్డమ్మ, ఎంఈఓలు ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్, రెడ్డన్న శెట్టి, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ నూర్‌అజాం, రాష్ట్రంలోని 13జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

## జగనన్నసురక్ష పేదలకు ఓవరం

సింగల్‌విండో అధ్యక్షులు కేవవరెడ్డి

రామసముద్రం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :



జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొన్నందుకు, ఆరోగ్యసురక్ష కార్యక్రమం విజయవంతమైనందుకు డాక్టర్లకు సింగల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. శనివారం మూగవాడిలో సర్పంచ్ పార్వతమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఇక్కరూ జగనన్న సురనక్ష కార్యక్రమాన్ని వినియోగించుకొన్నారు. ఇందులో దీర్ఘకాలకి వ్యాధులైన బీపి, షుగర్, గల్ల, కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లీల, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## మూగవాడిలో జగనన్న సురక్ష

రామసముద్రం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :



మండలంలోని మూగవాడి పంచాయితీలో సింగిల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి,సర్పంచ్ పార్వతమ్మ అధ్యక్షతన జగనన్న సురక్షకార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి ఆరోగ్యం అందించడమే జగనన్న లక్ష్యమని ఆమె కొనియాడారు. మండల వైసిపి నాయకులు ఎంపిపి కుసుమకుమారి, జడ్పిటిసి సిహెచ్‌రామచంద్రారెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, మండల కన్వీనర్ నందకిషోర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ భాస్కర్‌గౌడు, సర్పంచ్ పార్వతమ్మ, ఎంపిడిఓ నారాయణస్వామి, డిటి శ్రీనివాసరావు, ఈఓఆర్‌డి సుధాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, గెవెన్న, సృజన, మూర్తి, ఉదయ్ శంకర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, కొమ్ము నారాయణస్వామి, క్రిష్ణప్ప, శివ, ఆదినారాయణ, ఐసిడిఎస్ చంద్రకాంతమ్మ, పీడి ధనలక్ష్మి, భార్గవి, సునీత, మంజుల, అంజమ్మ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో స్టెమి విభాగం ఏర్పాటు

మదనపల్లెక్రైం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :



మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో గుండెసంబంధిత వ్యాధులకు చికిత్స అందించేందుకు గానూ అసుపత్రిలో సెగ్మెంట్‌ఎలివేషన్ వయోకార్డియల్ ఇన్ఫాఒన్ (స్టెమీ) గుండె సంబంధిత విభాగాన్ని ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా కంప్యూటర్, ఈసీజీ యంత్రం, మూడు బెడ్లు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పద్మాంజలిదేవి మాట్లాడుతూ గుండెపోటు బారినపడి వచ్చిన రగులకు వెంటనే ఈసీజీని తీయడంతో సంబందిత వైద్యులకు అంతర్జాలం ద్వారా పంపడం జరిగుతుందన్నారు. గుండెజబ్బు బాధితులకు ఇవ్వాల్సిన సూది, మందులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండెపోటుతో వచ్చే వారికి విలువైన సూదిమందును సూదిని అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సూది ఇచ్చిన తరువాత అత్యసవర వైద్యసేవలకు పంపడం జరుగుతుందన్నారు. ఇందుకోసం సిబ్బంది ఇప్పటికే శిక్షణ తీసుకొని వచ్చారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివరామక్రిష్ణ, నర్సింగ్ సూపరింటెండెంట్ నాగశ్రీ, స్టాఫ్ నర్సు హేమలత తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తులతో నిరసన

రామసముద్రం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :



మండలంలోని టిడిపి యువ నాయకులు రాజేష్ స్వామి ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కొవ్వుత్తులతో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలకు 14ఏళ్ళ ముఖ్యమంత్రిగా పనిచేసి మచ్చలేని నాయకునిగా పేరు పొందిన ఏకైక నాయకుడుని రాజేష్ కొనియాడారు. ఐటి రంగాన్ని రాష్ట్రానికి ముందచుచూపు ఉన్న నాయకుడు అని కొనియాడాను. ఈ కార్యక్రమంలో రాజేష్ స్వామి, మండల టిడిపి అధ్యక్షులు క్రిష్ణంరాజు రమణ, నాగరాజు, జయకుమార్, శ్రీకాంత్, నారాయణస్వామి, హోటల్ నారిస్వామి పాల్గొన్నారు.

## ఔత్సాహిక రైతులు నిరుద్యోగులకు ప్రోత్సాహకాలు

పీలేరు, అక్టోబరు 06 ప్రభాతవార్తః



నేషనల్ లైఫ్ స్టాక్ మిషన్ ద్వారా ఔత్సాహిక రైతులు నిరుద్యోగులకు పశుపోషణ రంగంలో ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు పశుసంవర్ధకశాఖ పీలేరు ఏడీ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఎన్ఎల్ఎమ్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గొర్రెలు, మేకలు, కోళ్లు, పందుల పెంపకం, పశుగ్రాసం , పశుదాన తయారీ రంగంలో అమలు చేస్తున్న సబ్సిడీ పథకాలపై పీలేరు రైతు ఉత్పత్తిదారుల సంఘం రైతులకు శనివారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగంగా ఉన్న పశుసంవర్ధక రంగాన్నివ్యవస్థాకత రంగంగా మార్చి మాంసం, గుడ్లు ,పాలు ఉత్పత్తి పెంచడమే కాకుండా మార్కెటింగ్ సౌకర్యం కల్పించి తద్వారా గ్రామీణ అభివద్ధి సాధించాలని ఎన్ఎల్ఎం లక్ష్యన్నారు. అందులో భాగంగా 100 నుంచి 500 గొర్రెలు, 1000 కోళ్లు, 100 పదులతో కూడిన యూనిట్ల ఏర్పాటుకు ఎన్ఎల్ఎం ద్వారా కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. ఆయా యూనిట్ల ఏర్పాటుకు యూనిట్ సామర్థ్యాన్ని బట్టి రూ.10 నుంచి రూ.50లక్షల వరకు 50శాతం సబ్సిడీ అందిస్తోందన్నారు. అనుభవం గల వ్యక్తిగత పశుపోషకులు రైతు ఉత్పాదక సంఘాలు స్వయం సహాయక సంఘాలు ఈపథకాలకు అర్హులన్నారు. ఎన్ఎల్ఎం ద్వారా గ్రామీణ స్థాయిలో పాలు, మాంసం , గుడ్లు, ఉత్పత్తిని పెంచుకుని అధిక ఆదాయం పొందడమే కాకుండా సుస్థిర ఆదాయాన్ని సాధించుకోవచ్చునని తెలిపారు. మరెన్ని వివరాలకు పశుసంవర్ధక శాఖ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. అనంతరం ఆయన ఎన్ఎల్ఎం విధివిధానాలు దరఖాస్తు చేసుకోవాల్సిన విధానం అందుకు అవసరమైన డాక్యుమెంట్లు గురించి వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బోదేసావలి, పశువైద్య నిపుణుడు ప్రదీప్, ఏపీ మాస్ ప్రాజెక్టు మేనేజరు భార్గవి, సీఈఓ ప్రత్యూష, పూజిత రైతులు పాల్గొన్నారు.

## రిఫ్రిజిరేటర్ వితరణ

కేవి.పల్లె, అక్టోబరు 06 ప్రభాతవార్తః



మండలంలోని గర్నిమిట్ట పీహెచ్‌సీలో రోగుల సౌకర్యార్థమై ఒక రిఫ్రిజిరేటర్‌ను కేవి.పల్లె మండల యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, జడ్పీటీసీ గజ్జల శ్రుతి తమ సొంత నిధులతో కొనుగోలుచేసి శనివారం ఆరోగ్యకేంద్రానికి అందించినట్లు వైద్యురాలు రేష్మా తెతియజేశారు. ఎంతో విలువైన రిఫ్రిజిరేటర్‌ను అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, గ్రామసర్పంచి రమణమ్మ, మండల సచివాలయ కన్వీనర్ సతీష్‌రెడ్డి, నాయకులు రెడ్డెప్పరెడ్డి, యర్రంరెడ్డి, గౌస్‌బాషా , హరి, రవి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మెగా మెడికల్ క్యాంపు

పీలేరు, అక్టోబరు 07ప్రభాతవార్తః

శ్రీషిరిడిసాయిబాబా చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఆదివారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించబడునని ట్రస్టు ప్రెసిడెంట్, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలియజేశారు. ఈశిబిరాన్ని ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాల్సిందిగా అధ్యక్షులు తెలియజేశారు. ఈశిబిరం నందు క్యాన్సర్, మెదడు, మూత్రపిండాల సంబంధమైన బన్నీ కేసెస్, రక్తనాల సంబంధమైన కిడ్నీ సంబంధమైన సాధారణ మెడిసిన్‌మొదలగు విభాగాలు వైద్య సదుపాయాలు అందజేయడం జరుగుతుంది. ఈశిబిరం నందు పింకు బస్సు చే క్యాన్సర్ నిర్దారణ పరీక్షలు కూడా నిర్వహించబడును. ఈకార్యక్రమం నందు క్యాంపు కార్యకర్తలైన చాంద్‌బాషా, వైస్ ప్రెసిడెంట్ లైన్సుక్లబ్ బెంగుళూరు మరియు ఎమ్మెస్ రామయ్య మెడికల్ కళాశాల వైద్య సిబ్బంది పాల్గొంటారని తెలియజేశారు.

## వైద్యపరీక్షలు చేసుకుందాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

వాల్మీకిపురం, అక్టోబరు 07 ప్రభాతవార్తః



వైద్యపరీక్షలు చేయించుకుందాం మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అని తహశీల్దారు ఫిరోజ్‌ఖాన్ అన్నారు. మండలంలోని గండబోయినపల్లెలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామస్తుల సమావేశాన్ని ఉద్దేశించి సర్పంచి గుర్రప్ప మాట్లాడారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేరిట ప్రభుత్వాధికారులు వైద్యులు మన ఇంటి వద్దకే వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. ఈఅవకాశాన్ని గ్రామస్తులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. ఈఅవకాశాన్ని గ్రామస్తులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రెడ్డెప్ప, భాస్కర్ రెడ్డి, శీనా, వల్లి, మౌలా ఖాదర్‌బాసా, కున్ను సద్దాం, నవాజ్ వైద్య సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీసీతారాముల కళ్యాణం

వాల్మీకిపురం, అక్టోబరు 06 ప్రభాతవార్తః



తితిదే ఆద్వర్యంలోని స్థానిక పట్టాభి రామాలయంలో శ్రీరాముడి జన్మ నక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం సీతారాముల కళ్యాణాన్ని వేద పండితులు మంత్రోచ్చారణల మద్య కన్నుల పండుగగా నిర్వహించారు. అంతకుమునుపు ఆలయంలో సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమై తదుపరి స్వామివార్లకు అభిషేకం, అనంతరం విశేషాలంకరణలో ముస్తాబైన సీతారాముల వారిని మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణంలోని ఆస్థాన మండపంలో స్వామివార్లను అధిరోహింప చేశారు. హాజరైన భక్తుల సమక్షంలోశాస్త్రోక్తంగా అర్చకులు స్వామివార్ల కళ్యాణాన్ని వైభవంగా జరిపించారు. స్వామివార్ల కళ్యాణాన్ని తిలకించిన భక్తులు పరవశించిపోయారు. కళ్యాణోత్సవం అనంతరం ఆర్జితసేవలో పాల్గొన్న దంపతులకు స్వామివారి వస్త్రాలతో పాటు ప్రసాదాలను ఆలయ సిబ్బంది ఉచితంగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు బాషికాచార్యులు, కష్ణస్వామి , తితిదే అధికారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడును వెంటనే విడుదల చేయాలి

రామాపురం, అక్టోబరు 7, ప్రభాతవార్త:



తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబునాయుడును వెంటనే విడుదల చేయాలని రామాపురం మండలం క్లస్టర్ ఇన్‌ఛార్జి రామకృష్ణగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం రాత్రి 7 గంటలకు రాయచోటి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి ఆదేశానుసారం కాంతితో క్రాంతి పిలుపు మేరకు నారా లోకేష్ విద్యుత్తు లైట్లు ఆపేసి కొవ్వొత్తితో నినాదాలు చేశారు. అక్రమ అరెస్టును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు గణేష్, సురేష్, సాయి, నరసింహా, శీను తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలు మారడం వ్యక్తిగతం..

బెదిరిస్తే బెండు తీస్తా..- పుత్తా నరసింహారెడ్డి

కమలాపురం, అక్టోబరు 7, ప్రభాతవార్త:



రాజకీయాల్లో పార్టీలు మారడం సర్వసాధారణంగా జరుగుతుందని తాము ఉన్న పార్టీ నచ్చకపోయినా, నష్టం జరుగుతుందనే భావనతో పార్టీ మారడం వ్యక్తిగతం.. బెదిరిస్తే బెండు తీస్తామని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం కమలాపురం నగర పంచాయతీ కోఆప్షన్ మెంబర్ రెడ్డి కరీం ఆ పదవికి, వైసీపీ పార్టీ పదవులకు రాజీనామా చేసి తన అనుచర వర్గంలోని సుమారు 200 కుటుంబాలతో వైసీపీ నుంచి టీడీపీలో చేరిన విషయం తెలిసిందే అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి మేనల్లుడు సీఎం జగన్‌రెడ్డిని అడ్డుపెట్టుకొని ఎక్కడి నుంచో మన ప్రాంతానికి వలస వచ్చి కమలాపురం నియోజకవర్గాన్ని కడప పట్టణాన్ని అందిన కాడికి దోచుకుంటున్నారన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

వాల్మీకిపురం, అక్టోబరు 07 ప్రభాతవార్తః



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దామని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం స్థానిక బైపాస్‌రోడ్డులో ఏర్పాటుచేసిన మండల స్థాయి వైకాపా కార్యకర్తల సమావేశం ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని వైకాపా నాయకుల, కార్యకర్తలు, గహసారథులు సంయుక్తంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు ఏవిధంగా ఉండేది. ప్రస్తుత జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు ఏవిధంగా ఉందో ప్రజలకు తెలియ చెప్పాలన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివద్ధికి ముమ్మాటికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అవసరం ఉందన్న విషయం ప్రజలకు నొక్కి చెప్పాలన్నారు. ఇది ఎన్నికల సమయమని రాబోవు ఎన్నికల్లో వైకాపా శ్రేణులు అంతా కలిసి కట్టుగా ఉంటూ పార్టీ విజయానికి కషిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కురబ కార్పోరేషన్ డైరెక్టర్ నరసింహులు, రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీం, చింతల ఆనందరెడ్డి, సర్పంచి గంగులమ్మ, విండో అధ్యక్షులు శ్రీధర్ రాయల్, ఆర్‌బీకే ఛైర్మన్ నీళ్ల భాస్కర్, వైస్‌ఎంపీపీ వెంకటరమణ, ఉప సర్పంచి కేశవరెడ్డి, నాయకులు రాయుడు, ఆనంద్, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయితీ శనగలు పంపిణీ

కొండాపురం, అక్టోబరు 07, ప్రభాతవార్త :



కొండాపురం మండలంలోని కోనవారిపల్లెలో వ్యవసాయ ఆధ్వర్యంలో శనివారం బుడ్డశనగల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ శేఖర్‌ల చేతుల మీదుగా రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి ఎ.వి.రామాంజులరెడ్డి మాట్లాడుతూ రాయితీ శనగలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి రైతు తప్పకుండా శనగలు సాగుచేసి ఈపంటలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రాజనరసింహారెడ్డి, సర్పంచి సుదర్శన్‌రెడ్డి, కోనవారిపల్లె సర్పంచి రవీంద్రారెడ్డి, వీఏఏ సురేష్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

## యనమల శ్రీనివాస్‌కు అరుదైన గౌరవం

పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 7ప్రభాతవార్త:

పల్నాడు జిల్లాలో జరిగే పల్నాడు కవితోత్సవం వేడుకలకు పోరుమామిళ్ళకు చెందిన జ్ఞాన సరస్వతిదేవి చారిటబుల్ ట్రస్ట్ జాతీయ అధ్యక్షులు యనమల శ్రీనివాస్ యాదవ్‌ను ఆత్మీయ అతిథిగా ఆహ్వానం పంపారు. తెలుగు రాష్ట్రాలలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవి చారిటబుల్ ట్రస్ట్ సేవలను గుర్తింపుగా పల్నాడు జిల్లా కలెక్టర్‌తో తేగీ శివశంకర్ చేతుల మీదుగా సేవా పురస్కారంను యనమల శ్రీనివాస్ యాదవ్ అందుకోనున్నారు.

## కాంతితో క్రాంతి కార్యక్రమం

కలికిరి, అక్టోబరు 7, ప్రభాతవార్త:

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అదే విధంగా పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పిలుపు మేరకు చింతపర్తి పంచాయతీ చారావాండ్లపల్లెలో తెదేపా యువనేత మద్దెల గిరిబాబు ఆధ్వర్యంలో కాంతితో క్రాంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాండిళ్లు వెలిగించి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మద్దతు ప్రకటంచారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, మహిళలు స్థానిక ప్రజలు పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతమైంది.

## రేషన్ పంపిణీ జాప్యంపై ఎమ్మెల్యేకి ఫిర్యాదు

కలికిరి, అక్టోబరు 7, ప్రభాతవార్త:



ఇంటి వద్దకే నిత్యావసర సరుకుల పంపిణీ సక్రమంగా జరగడం లేదని గతంలో మాదిరి చౌక దుకాణం ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని ఇందిరమ్మ కాలనీ వాసులు, ప్రజలు పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి ఫిర్యాదు చేశారు. శనివారం ఎమ్మెల్యే ఇందిరమ్మ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు రేషన్ సరుకులు గత వారం రోజులుగా పంపిణీకి నోచుకోవడం లేదని సర్వర్ పని చేయడం లేదంటూ సరఫరా చేసే వాహనదారులు పేర్కొంటున్నారు. ప్రతి రోజు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ పథకం రద్దు పరిచి గతంలో లాగే చౌకదుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేయాలని ప్రజలు ఎమ్మెల్యేని కోరారు. కాలనీల్లో మంచినీటి సమస్య ఎక్కువగా ఉందన్నారు. ఎమ్మెల్యే స్పందిస్తూ కాలనీలో బోర్లు వేసి మంచినీటి సమస్య పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం ప్రజల నుంచి సమస్యలు తెలుసుకొని ఎమ్మెల్యే అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలికిరి సహకార బ్యాంక్ చైర్మన్ నల్లారి శ్రీకర్‌రెడ్డి, వైసీపీ కన్వీనర్ చింతల రమేష్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, కలికిరి పంచాయతీ వార్డు మెంబర్ ఖాదర్‌బాషా, కలికిరి మండలం వైసీపీ మైనార్టీ యువనేత ఎస్.హనీఫ్, ఎంపీటీసీ బోగేష్, కలికిరి ఏపీవో సుజాత, అధికారులు పాల్గొన్నారు.

## బిటి కళాశాల మాజీ కరస్పాండెంట్ కోదండపాణి మృతి

మదనపల్లె, అక్టోబర్ 7 ప్రభాతవార్త :



మదనపల్లె బిటి కళాశాల మాజీ కరస్పాండెంట్ డి.కోదండపాణి(91) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. సొసైటికాలనీలోని ఆయన స్వగృహంలో మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. అనంతపురం జిల్లాకు చెందిన ఇతను 1965లో బిటి కళాశాలలో లెక్చరర్‌గా నియామకమై అనంతరం ప్రిన్సిపాల్, కరస్పాండెంట్‌గా పనిచేశారు. ఇతనికి ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు కలరు. 2011లో బిటి కళాశాల కరస్పాండెంట్‌గా పదవీవిరమణ పొందారు. రాయలసీమలో ఎంతో చరిత్ర కలిగిన కళాశాల అభివృద్ధికి ఆయన ఎనలేని కృషి చేశారు. ఈయన మృతి పట్ల కళాశాల అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత కరస్పాండెంట్ వైఎస్.మునిరత్నంలు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## వైభవంగా శ్రీవారికి విశేష పూజలు

బద్వేలు అర్బన్, అక్టోబరు 7, ప్రభాతవార్త:



పట్టణంలోని సిద్ద వటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మిమ గోదాదేవి సహిత శ్రీవేంకటేశ్వర అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి వీరేషా చార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చనతో పాటు పలు రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అభిషేకం ఉభయదాతలుగా అడ్వకేట్ నాగేంద్రప్రసాద్ సతీమణి హేమలత, సునీల్‌కుమార్, సతీమని నవలత, వల్లంకొండు శివకుమార్, సతీమణి పుష్పలత, వెంకటేశ్వర్లు సతీమని మహాలక్ష్మీ, రఘురామయ్య సతీమని కనకదుర్గ కుటుంబ సభ్యులకు స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ వెంకటరమణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఆరోగ్య రక్ష

ఓబులవారిపల్లె, అక్టోబరు 7, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఆరోగ్యరక్ష అని ఓబులవారిపల్లె తహసీల్దార్ పుల్లారెడ్డి సూచించారు. శనివారం మండల పరిధిలోని కొర్లకుంట గ్రామంలో ఎంపీటీసీ సభ్యులు వత్తలూరు రోహిని కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో విజయారావు అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ జగనన్న ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ కిరణ్‌కుమార్, నర్సారెడ్డి, నాగిరెడ్డి, వైద్య అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 21వ రోజుకు చేరుకున్న రిలే దీక్షలు

జమ్మలమడుగు, అక్టోబరు 7, ప్రభాతవార్త:



మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన రిలే నిరాహారదీక్షలు బుధవారానికి 25వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వైకాపా ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని తీవ్రంగా ఖండించారు. అనంతరం తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ చిత్రపటానికి, శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. చిన్న, నవీన్ రాయల్, జితేంద్ర రాయల్, దువ్వూరు మురళీ, సూర్య రాయల్, కొండయ్య, నాగరాజు, సుమన్, రాజేష్ రాయల్, పులికొండ, జక్కల సాయి సుధీర్ బాబు, సంజీవరాయుడు, పి.బాబు, సురేష్ రాయల్, సుబ్బరాయుడు, మధు రాయల్, దివాకర్ రాయల్, సిద్ధి రామకృష్ణ, మిరియాల జనార్ధన్, మురళీ, వెంకట్ రాముడు, వెంకట సుబ్బయ్య, శ్రీనివాసులు, వీరశేఖర్, మహేష్, సూరి, నాగేంద్ర, చంద్రశేఖర్, రామకృష్ణయ్య, రమేష్, శివరామ ప్రసాద్, శ్రీనివాసులు, అరవింద్, రాజేష్, సుబ్బరామయ్య, దాదిశెట్టి శీను, నాగసుబ్బయ్య, మహేష్, రాజు, అంకాలయ్య, భరత్‌రాయల్, కిష్టయ్య, మల్లికార్జున, సుబ్బరాయుడు, బాబు, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, సాంబశివుడు, సురేష్, బాలిశెట్టి అయ్యవారయ్య, ప్రసాద్, సుబ్రమణ్యం, వినోద్, ప్రసాద్, రవిత, రాజేష్, నవీన్, మల్లికార్జున, పురుషోత్తం, అంజి, సునీల్, జనార్ధన్ బాబు, సుబ్రమణ్యం, రంగనాయకులు, మోహన్, మహేష్, వరప్రసాద్, వెంకటేష్, శంకర్, రమణమూర్తి, రవికుమార్, సంజీవ, గురుప్రసాద్, గురునాథ్, హర్ష రాయల్, కిరణ్, సూరి, ఉరుటూరు బాబు, మాజీ ఎమ్మెల్సీలు నారాయణరెడ్డి, శివనాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డిలు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గ బలిజ సంఘం సోదరులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

దహనక్రియలు



జననం 01.06.1933
కీ॥శే॥ శ్రీ డి.కాదండపాణి గారు
మరణం 07.10.2023
Retd. Principal, Retd. Correspondent, B.T.College, Madanapalle
మంచికి మారుపేరుగా నిలిచి, మాకు ఆప్యాయత అనురాగాలు పంచి
మా కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు
విద్యా బుద్ధులు నేర్పించిన కీ॥శే॥ శ్రీ డి.కాదండపాణి గారు
07.10.2023 శనివారం ఉదయం 8.45 ని॥ స్వర్గస్థులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
దహనక్రియలు 08.10.2023 ఆదివారం ఉదయం 10.00 గంటలు ...
ఇట్లు... కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు శ్రేయోభిలాషులు

KSRM
COLLEGE OF ENGINEERING
(UGC - Autonomous)
Kadapa, Andhra Pradesh, India - 516 005
Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Ananthapuramu
KSNR

SPOT ADMISSIONS 2023-24 (I-B.TECH)

Eligible candidates for admission into I B.Tech courses who are Eligible & not taken admission in any college can attend on 09.10.2023 by 5.00 PM in the college premises with all original certificates for admission into vacant seats as given below.

B.Tech: CE,EEE,ME,ECE,CSE

Eligibility: Having a minimum of 45% of marks for OC category and 40% for BC,SC,ST category in Inter/Equivalent examination.

Note:Students joining under spot admissions will not be eligible for fee reimbursement.

EAPCET Code : KSRM
PRINCIPAL

CONTACT PHONE NUMBERS
9440352335, 9493339222, 9440169375, 9849777831, 9398151350, 8919936410

SPOT ADMISSIONS 2023-24
(II B.TECH –LATERAL ENTRY)

A few seats are available for admission into II B.Tech (Lateral Entry) in the CE & ME branches for the year 2023-24.

Interested and eligible candidates having a minimum of 45% of marks for OC category and 40% for BC,SC,ST category in Diploma/Equivalent examination students may attend for spot admissions on 10.10.2023 by 5.00 PM.

Note:Students joining under spot admissions will not be eligible for fee reimbursement.

ECET Code : KSRM
PRINCIPAL

CONTACT PHONE NUMBERS
9440352335, 9493339222, 9440169375, 9849777831, 9398151350, 8919936410
ksrmceofficial www.ksrmce.ac.in 8143731980, 8575697569

## నేరాల నియంత్రణకు కృషి చేయండి

ఎస్పి క్రిష్ణారావు

రామసముద్రం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :



అన్నమయ్యజిల్లా ఎస్పి క్రిష్ణారావు శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ముందుగా ఎస్పికి ఎస్ఐ చంద్రశేఖర్ పోలీస్ సిబ్బంది ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మండలంలోని నేరాల నియంత్రణకు ఎస్ఐ, పోలీస్ సిబ్బంది కృషి చేయాలని సూచించారు. దీర్ఘకాలిక కేసులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. మద్యం, ఇసుక అక్రమ రవాణాలతోపాటు అసాంఘీక కార్యక్రమాలపై దృష్టి సాధించాలన్నారు. పాత నేరస్తులు, రౌడీషీటర్ల కదలికపై నిఘా పెంచి శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. మండలంలోని నాయకులు, గ్రామలపై అడిగారు. సమస్యాత్మకంగా ఉన్న గ్రామాల గురించి అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి కేశప్ప, సిఐ శివాంజనేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, అక్టోబర్ 7 ప్రభాతవార్త :



ప్రజల ఆరోగ్యం కోసం వైకాపా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని రామారావుకాలనీ, మున్సిపల్ హైస్కూల్ నందు, కోళ్ళబైలు పంచాయితీ నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల ఆరోగ్యం కోసం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. వాలంటీర్లు, సచివాలయ ఆరోగ్య సిబ్బంది ఇంటింటా సర్వే నిర్వహించి సురక్ష క్యాంపుల్లో వైద్యం అందించేందుకు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. క్యాంపుల్లో వైద్యచికిత్సలు పొందినవారికి నాణ్యమైన మందులను కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. వివిధ రకాల జబ్బులకు సంబందించి వైద్యులు చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలతో పాటు గ్రామీణ ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజా ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ నూర్‌అజాం, కౌన్సిలర్లు భానుప్రసాద్, మేస్త్రీ శ్రీనివాసులు, శివయ్య, వైసిపి నాయకులు రహీమ్, బాలగంగాధర్‌రెడ్డి, ఇర్ఫాన్‌ఖాన్, ఆంజి, ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బసినాయుడుగారిపల్లెలో కాంతి క్రాంతికి మహిళల నీరాజనం



రాజంపేట అర్బన్, అక్టోబరు 7 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు రాజంపేట మండలంలోని పలు గ్రామాల్లో శనివారం రాత్రి కాంతి క్రాంతికి సంఘీభావంగా మహిళలు పోటెత్తారు. ఎగువ బసినాయుడుగారిపల్లెలో, దిగువ బసినాయుడుగారిపల్లె రామాలయం వద్ద, ఇసుకపల్లె, మేకవారిపల్లె, కొల్లావారిపల్లె, మిట్టమీదపల్లె, కూచివారిపల్లెల్లో మహిళలు కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం తెలిపారు. చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సేవ్ డెమోక్రసి అంటూ మహిళలు గలం విప్పారు. తాళ్లపాక, ఊటుకూరు గ్రామాల్లో కూడా తెలుగుదేశం నాయకులు లైట్లు ఆర్పివేసి టార్చ్‌లైట్లు, సెల్‌ఫోన్ లైట్లతో, కొవ్వొత్తులతో చంద్రబాబుకు సంఘీభావంగా, ఆయన అరెస్ట్‌కు నిరసనగా నినాదాలు చేశారు.

## జడ్పీ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ

జిల్లా ఉప విద్యాధికారి ఆనందరెడ్డి

పీలేరు, అక్టోబరు 07 ప్రభాతవార్తః



స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల కోటపల్లె (బాలికలు) పాఠశాలను తిరుపతి జిల్లా ఉప విద్యాధికారి ఆనందరెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. అటెండెన్సు యాప్‌ను పరిశీలించారు. ప్రతిరోజు ఉపాధ్యాయులు ఇన్‌టైంలో పాఠశాలకు వచ్చి అటెండెన్సు యాప్‌లో నమోదు చేసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు ఒక నెలలో మూడు రోజులు మించి ఉపాధ్యాయులు ఇన్‌టైంలో రాకపోయిన ఎడల అది సెలుగా పరగణిస్తామన్నారు. నోటుపుస్తకాలు, వర్కుబుక్కులను ఉపాధ్యాయులు కరెక్షన్ చేస్తున్నారా లేదా అని తనికీ చేశారు. బైజూస్ ట్యాబులను ప్రతిరోజు ఉపాధ్యాయులు పాఠశాలకు తీసుకురావాలని అందుకు మినహాయింపు లేదని అన్నారు. ఇటీవల జరిగిన ఎఫ్ఏ 2 పరీక్షలో టాపర్సు అయిన 9 వ తరగతి విద్యార్థినిలు యోషిత, రుషిత, పల్లవి లతో సెల్ఫీ తీసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీచేసి తానే పిల్లలకు వడ్డించి పిల్లలతో పాటు భోజనం తిన్నారు. సిబ్బందితో సమావేశమై మాట్లాడుతూ ఉపాధ్యాయులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఉపాధ్యాయులకు తగు సలహాలు సూచనలు అందజేశారు. అనంతరం మండల విద్యాశాఖ అదికారి కార్యాలయం సందర్శించారు రికార్డులను పరిశీలించారు. ఎస్ఎస్‌సీ ఫెయిల్ అయిన విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్పించాలని అన్నారు. నాడు నేడు పనులపై సమీక్ష నిర్వహించారు. సీఆర్పీలు క్షేత్రస్థాయిలో తనిఖీచేసి నాడు నేడు పనులు బడి మానేసిన పిల్లల వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ లోకేశ్వరరెడ్డి, ఎంఈఓ 2 పద్మావతి, జడ్పీ ఉన్నత పాఠశాల కోటపల్లె (బాలికలు) హెచ్‌ఎంలు రెడ్డిబాబురెడ్డి, బోధనా సిబ్బంది మధులత , ఉదయశ్రీ, కష్ణవేణి, నాగరాణి, లక్ష్మీదేవి, రామకష్ణ అలివేలు, సుధాకర్, అల్లాబక్షు, జయలక్ష్మి, రాదా, ఉపాధ్యాయులు రమణమ్మ, రేణుక, సీఆర్పీలు మురళీధర్‌రాజు, అశోక్, నాగరాజు, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## నూర్‌బాషా కాలనీలో అంగన్‌వాడీ కేంద్రంలో బాల్య వివాహాలపై అవగాహన

– మహిళా పోలీస్ మీనా

బద్వేలు అర్బన్, అక్టోబరు 7, ప్రభాతవార్త:



చిన్న వయసులోనే అభం శుభం తెలియని మైనర్ బాలికలకు వివాహాలు చేసి వారి జీవితాలు నాశనం చేయొద్దని మహిళా పోలీస్ మీనా అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని సుమిత్రా నగర్–2, నూర్ బాషా కాలనీ, అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భవతులు, బాలింతలకు సంపూర్ణ పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను, బాల్య వివాహాలు చేయడం వల్ల వచ్చే అనర్థాల గురించి, ఆడపిల్ల పుడితే బరువు కాదన్న ఆలోచన ఉండకూడదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న సుకన్య సమృద్ధి యోజన పథకం గురించి మీనా వివరించారు. బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చిన్న వయసులో పెళ్లి చేస్తే చాలా మంది అనేక ఇబ్బందులు పడుతున్న సంఘటనలు ఉన్నాయని కావునా ఎక్కడ కూడా బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. అనంతరం పోలీసు చట్టాల గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ హసీనా, సుదాదేవితో పాటు పలువురు పాల్గొన్నారు.

## రాయలసీమ ద్రోహి వైకాపా

వేంపల్లె, అక్టోబరు 07, ప్రభాతవార్త :



క్రిష్ణానదీ యాజమాన్య బోర్డు కార్యాలయం హైదరాబాదు నుండి రాయలసీమలోని కర్నూలుకు కాకుండా విశాఖపట్టణానికి తరలించాలని వైకాపా ప్రభుత్వం నిర్ణయించడం గర్హనీయమని, జగన్ రాయలసీమ వాగా ఉంటూ పదే పదే రాయలసీమకు ద్రోహం చేస్తున్నారని కాంగ్రెస్ రాష్ట్ర మీఇయా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. వేంపల్లెలో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టం, 2014 సెక్షన్ 85 ప్రకారం విభజన జరిగిన 60రోజుల్లోపు క్రిష్ణా బోర్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. కానీ తొమ్మిదిన్నర ఏళ్లు గడిచినా ఏపీలో ఇప్పటికీ ఏర్పాటు కాలేదన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదులోనే ఉందన్నారు. బీజేపీ నిర్లక్ష్యం, టీడీపీ, వైకాపాల చేతగానితనం ఇందుకు కారణాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి క్రిష్ణానదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని రాయలసీమలోని కర్నూలులో ఏర్పాటు చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## కాంతితో క్రాంతి విజయవంతం






పులివెందుల, అక్టోబరు 07, ప్రభాతవార్త :

తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పులివెందులలో శనివారం నిర్వహించిన కాంతితో క్రాంతి విజయవంతమైంది. నిరసన కార్యక్రమాలను శాంతియుతంగా నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో పులివెందుల నియోజకవర్గంలో కూడా నారా లోకేష్ పిలుపుమేరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బటెక్ రవి ఆదేశానుసారం కాంతితో క్రాంతి కార్యక్రమం నిర్వహించి విజయవంతం చేశారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లెలో తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో, తొండూరులో శివమోహన్‌రెడ్డి, లింగాలలో విశ్వనాథరెడ్డి, సింహాద్రిపురంలో మారెడ్డి జోగిరెడ్డిల ఆధ్వర్యంలో కాంతితో క్రాంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమర్‌నాథ్, మల్లారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, గుర్రప్ప, క్రిష్ణారెడ్డి, వెంకటరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, నారాయణస్వామి, మనోజ్‌కుమార్‌రెడ్డి, బాలగంగిరెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

– వేంపల్లెలో : తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం వేంపల్లెలో తెదేపా నాయకులు రాష్ట్ర మైనార్టి కార్పొరేషన్ మాజీ డైరెక్టరు ఎస్ఎండి షబ్బీర్ ఆఫీసు నుండి అడ్డరోడ్డు, నాలుగురోడ్ల సర్కిల్, అంబేద్కర్ విగ్రహం వరకు కాంతిలో క్రాంతి కొవ్వొత్తులు వెలిగించి బాబుపైన పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని, సైకో పోవాలి.. సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో తెదేపా నాయకులు తిప్పారెడ్డి, పూల బక్షు, పి.వి.రమణ, వెంకటస్వామి, గోటూరు నాగభూషణం, మోహన్‌రెడ్డి, మహబూబ్‌షరీఫ్, బాబాగౌస్, ఈశ్వరయ్య, శివయ్య, అల్లాబకాష్, హబీబ్, భాస్కర్, ఎం.వి.రమణ, లాడెన్, తెదేపా నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో కాంతితో క్రాంతి

రాయచోటి, అక్టోబరు 7, ప్రభాతవార్త:



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాయచోటి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి తెదేపా శ్రేణులతో శనివారం రాత్రి 7 నుంచి 5 నిమిషాల పాటు కాంతితో క్రాంతి కార్యక్రమం సందర్భంగా విద్యుత్తు లైట్లు ఆర్పి కొవ్వొత్తుల వెలుగులు నింపి నిరసన వ్యక్తం చేశారు. మండిపల్లి ఆధ్వర్యంలో నల్ల దుస్తులు ధరించి కాగడాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## ఆటల పోటీల్లో నల్లపురెడ్డిపల్లె విద్యార్థుల ప్రతిభ

పులివెందుల రూరల్, అక్టోబరు 07, ప్రభాతవార్త :



పులివెందుల మండలంలోని నల్లపురెడ్డిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పలు ఆటల పోటీల్లో ప్రతిభ కనపరిచారు. అండర్–17 బాలికల సాఫ్ట్‌బాల్ విభాగంలో బి.మౌనిక, ఎస్.ప్రవల్లిక, ఎం.మంజూష, బేస్‌బాల్ విభాగంలో ఎస్.ప్రవల్లిక, డి.వరలక్ష్మి, ఎం.మంజూష, అండర్–14 బాలికల సాఫ్ట్‌బాల్‌విభాగంలో బి.శైలజ, ఎ.కీర్తన, ఎస్.యజ్ఞేశ్వరి, ఎం.అఫ్రీన్ ప్రతిభ కనపరిచారు.

## ప్రజల ఆధరణ పొందుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష

సంబేపల్లె, అక్టోబరు 7, ప్రభాతవార్త:



సీఎం జగన్ రాష్ట్ర ప్రజల ఆరోగ్య సురక్షకై విస్తృతంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రోజు రోజుకు ప్రజాధరణ పొందుతోందని అన్నమయ్య జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చిదంబరంరెడ్డి అన్నారు. సంబేపల్లె మండల పరిధిలోనే శనివారం అంకిరెడ్డిగారిపల్లె సచివాలయ సముదాయంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన కార్యక్రమం ప్రజలకు సంజీవిని లాంటిదని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన తెలిపారుకార్యక్రమంలో ఎంపీడీవో నరసంహులు, కె.సి.ఎస్.కన్వీనర్ వెంకటరమణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు కొత్తలూరు రవీందర్ నాయుడు, సర్పంచ్ పాల వెంకటరమణ, ఐసీడీఎస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## అప్పుల వేధింపులు తాళలేక గడ్డిమందు తాగి ఆత్మహత్య

రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 7 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని సిద్ధిరాజుకండ్రిక గ్రామానికి చెందిన సత్యనారాయణరాజు(52) గత రాత్రి అప్పులవారు నిత్యం వేధిస్తుండడంతో తీవ్ర మనస్థాపానికి గురై శుక్రవారం రాత్రి గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని బంధువులు తెలిపారు. మృతుడు ప్రధాన రహదారి వద్ద వాహనాల ఇంజన్ ఆయిల్, స్పేర్‌పార్ట్స్ దుకాణాన్ని నిర్వహిస్తూ కొంతవరకు వ్యాపారం సక్రమంగా జరగకపోవడంతో అప్పు ఇచ్చిన యజమానులు నిత్యం షాపు వద్దకు వెళ్లి పలురకాల దూషణ మాటలతో వేధించడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఇంటిలో ఉన్న గడ్డిమందును తాగి బలవన్మరణానికి గురయ్యారని బంధువులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరి కుమారులు ఇద్దరు లండన్‌లో చదువుకుంటున్నారు. కాగా రైల్వేకోడూరు పట్టణంలో వడ్డీ వ్యాపారులు 6 నుంచి 10 రూపాయలు వడ్డీలతో వ్యాపారులకు నరకం చూపిస్తున్నారని, ఇటీవల పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన రమేష్ అనే వ్యాపారి కూడా ఇంటిలో ఉరి వేసుకుని మృతిచెందాడు. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు దృష్టి సారించి అధిక వడ్డీలతో హింసిస్తున్నవారిని అరికట్టాలని మృతుని బంధువులు పేర్కొన్నారు.

## సీఎం జగన్ హయాంలోనే సంక్షేమ పథకాలు

పులివెందుల రూరల్, అక్టోబరు 07, ప్రభాతవార్త :



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే అర్హులందరికి సంక్షేమ పథకాలు దక్కుతున్నాయని పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైస్‌ఛైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డిలు అన్నారు. పులివెందులలోని చిన్నన్నరూములు, నగరిగుట్ట ప్రాంతాల్లో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథ కాల గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఓతూరు రసూల్, కౌన్సిలర్లు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాక్ కేంద్రాన్ని పరిశీలించిన శిక్షణ కలెక్టరు

పులివెందుల రూరల్, అక్టోబరు 07, ప్రభాతవార్త :



పులివెందులలోని న్యాక్ శిక్షణ కేంద్రం, వైఎస్ఆర్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్, ట్రైనింగ్ అకాడమీను శిక్షణ కలెక్టరు మౌర్య భరద్వాజ్ శనివారం పరిశీలించారు. ఇక్కడి ల్యాబ్‌లు, శిక్షణ పరికరాలను, శిక్షణ విధానాలను ఆయా ట్రైనర్లతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాక్ ఇన్‌ఛార్జి చెన్నకేశవులు, ఏపీఎస్ఎస్‌డీసీ కోఆర్డినేటరు తరుణ్, జాబ్స్ కోఆర్డినేటరు దివాకర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కలియుగం పట్టణంలో సినిమా చిత్రీకరణ పూర్తి

పులివెందుల, అక్టోబరు 07, ప్రభాతవార్త :



నాని మూవీ వర్క్స్ అధ్వర్యంలో విశ్వ కార్తిక్, ఆయూషి పటేల్ నటీ నటులు జంటగా నటిస్తున్న కలియుగం పట్టణంలో సినిమా షూటింగ్ నేటితో కడప జిల్లాలో పూర్తి అయ్యిందని సినిమా నిర్మాత, కందుల గ్రూప్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) తెలిపారు. ఈ సందర్భంగా నేడు కడప నగరంలోని డా. వై. ఎస్ఆర్ బస్సు ప్రాంగణం లో కొన్ని సన్నవేశాలను తెరకెక్కించిన సందర్భంగా వారు మాట్లాడుతూ నేటితో సినిమా చిత్రీకరణ కడప జిల్లాలో పూర్తి అయ్యిందని, చిత్రం షూటింగ్ 45 రోజుల కాల వ్యవధిలో సినిమా షూటింగ్ ఎటువంటి ఆటంకాలు లేకుండా, విజయవంతంగా షూటింగ్ జరిగిన కాలంలో చిత్ర బృందానికి, కందుల కుటుంబానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ (వివిధ ప్రభుత్వ శాఖల వారికీ) పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతూ దసరా పండుగకి తుది మెరుగులు దిద్ది ఈ ఏడాది చివరిలో లేక వచ్చే ఏడాది తొలి త్రైమాసికంలో సినిమాను ప్రేక్షకులకు విడుదల చేస్తామని తెలియజేశారు. అనంతరం చిత్ర దర్శకులు రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా వాసులకు ముఖ్యంగా కడప జిల్లా ను సినిమాలో తీయడం ఆనందం వ్యక్తం చేస్తూ జిల్లా ప్రజలకు, ఈ సినిమా మంచి సందేశాన్ని ఇవ్వటమే కాకుండా, మంచి కుటుంబ కథా చిత్రం అని ఆశాభావం వ్యక్తం చేస్తూ, విజయవంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత, డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), జి.మహేశ్వర్ రెడ్డి, కాటమ్ రమేష్, సినిమా కథ, డైలాగ్స్ ,స్క్రీన్ ప్లే, దర్శకత్వం శ్రీ రమాకాంత్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ చరణ్ మాధవనేని, ఎడిటర్ గ్యారీ, మ్యూజిక్ అజయ్ ఆరసాధ, స్వరాలు సమ కూర్చిన వారు చంద్ర బోస్, భాస్కర భట్ల, చిత్రం మేనేజర్ రవి కుమార్ అలంక, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాంప్రకాష్ రెడ్డి, స్టంట్ ప్రేమ్ సన్, ఆర్ట్ రవి కుమార్, కొరియో గ్రాఫర్ మోయిన్ మాస్టర్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసరు సతీశ్, కళాశాల అడ్మి నిస్ట్రేటివ్ మేనేజర్ పి. ప్రేమ్ కుమార్, సినిమా కార్య నిర్వాహక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొవ్వొతులతో నిరసన

చిన్నమండెం, అక్టోబర్ 7ప్రభాతవార్త:



రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు క్రాంతితో చంద్రబాబునాయుడుకు మద్దతుగా నేను సైతం అంటూ చిన్నమండెం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం కొవ్వొత్తులతో ఈ సైకో ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొవ్వొత్తి వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్ మల్లికార్జున, తెలుగు యువత అధ్యక్షుడు తాహీద్ ఖాన్, రాంప్రసాద్ నాయుడు, బాలచంద్ర యాదవ్, శివ సాదిక్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు కళాశాల నుంచే పొదుపును పాటించాలి

ఎపిజిబి ఛైర్మన్ రాకేష్ కశ్యప్

రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 7 ప్రభాతవార్త



విద్యార్థులు డిగ్రీ నుంచి బ్యాంకు సేవింగ్‌లను కలిగి ఉండాలని ఎపిజిబి బ్యాంకు ఛైర్మన్ రాకేష్ కశ్యప్ అన్నారు. శని వారం పట్టణంలోని శ్రీసాయి అకాడమి కళాశాలలో ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య ఆధ్వర్యంలో సంకల్ప సప్తా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎపిజిబి ఛైర్మన్ రాకేష్‌కశ్యప్ మాట్లాడుతూ ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యత సదస్సును పుర ష్కరించుకుని ప్రతిఒక్క విద్యార్థిని విద్యార్థులు బ్యాంకింగ్ సేవలను పొందుప రుచుకోవాలని, ముఖ్యంగా ఈ దశ నుంచే పూర్తిస్థాయిలో బ్యాంకింగ్ సేవలను పొందాలన్నారు. ప్రతిఒక్కరు ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు సేవలను సద్వినియో గం చేసుకుని ప్రగతికి బాటలు వేయాలని, పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు తమ బ్యాంకు ముందంజలో ఉందని అన్నారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులు వారి బంగారు భవిష్యత్తుకు బ్యాంకులు కూడా చేయూతని చ్చి వారిని ఆర్థిక ప్రగతిలో రాణించే విధంగా తమ బ్యాంకు చేయూతనిస్తుందని అన్నారు. కార్యక్రమంలో సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య, ఎస్ఎన్ శ్రీనివాసులు, ఆర్ఎం సుశాంత్‌స్వరూప్, నాబార్డు డిడిఎం విజయ్‌విహా రి, ఎపిజిబి మెయిన్‌బ్రాంచ్ మేనేజర్ శాంతారాజ్, అదేవిధంగా పలు ఎపిజిబిల మేనేజర్‌లు వాసు, ఝాన్సిరాణి, శేషాద్రి, సాయి పాల్గొన్నారు. అనంతరం రాకేష్ కశ్యప్, ముత్యాల

వార్త



ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్
విలేకర్లు కావలెను
తెలుగు దినపత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దినపత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను
కావలసిన సెంటర్లు
అన్నమయ్య జిల్లా :
బి.కొత్తకోట, పెద్దతిప్పసముద్రం, మొలకలచెరువు, చిట్వేలి
వైఎస్ఆర్ జిల్లా : ముద్దనూరు, మైలవరం, పెద్దముడియం, బద్వేల్ రూరల్, జమ్మలమడుగు రూరల్, వల్లూరు, చెన్నూరు
ఇంటర్వ్యూ తేది : 10-10-2023
మీ పూర్తి బయోడేటాతో క్రింది చిరునామాలో సంప్రదించలరు
వార్త
కార్యాలయం, హౌసింగ్ హోర్డు కాలనీ, కడప.
సెల్ : 9848787289, 9491490468,